

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

అధికారంపోతుందని తెలిసి వైసీపీ రౌడీమూకలకు నిద్రపట్టడం లేదు. అర్ధరాత్రి సమయంలో పల్నాడు జిల్లా, క్రోసూరులో టీడీపీ కార్యాలయానికి నిప్పు పెట్టారు. క్రోసూరు ప్రజాగళం సభకు వచ్చిన జన స్పందన చూసి ఓర్వలేకపోయారు. రౌడీయిజం, విధ్వంసం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం వైసీపీ వాళ్ళ నైజం. ప్రజలంతా ఏకమై రాజకీయాల నుంచి వైసీపీ రౌడీలను తరిమి కొట్టాలి. - నారా చంద్రబాబునాయుడు

### నేడు టీడీపీ కార్యాలయంలో
## పంచాంగ శ్రవణం
### హాజరుకానున్న చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): క్రోధి నామ ఉగాది సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మంగళవారం ఉగాది వేడుకల్లో పాల్గొంటారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఉదయం 9.30లకు జరిగే పంచాంగ శ్రవణంలో చంద్రబాబు పాల్గొంటారు.

### ప్రజల ధర్మాగ్రహంలో
# చెడు దహనం కావాలి
### చంద్రబాబు
### క్రోధినామ ఉగాది శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారందరికీ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల సమయంలో మనందరం క్రోధి నామ తెలుగు సంవత్సరంలో అడుగు పెడుతున్నాం. క్రోధి అంటే కోపంతో ఉన్న వారు అని అర్థం. అయితే నేడు మీ ఆగ్రహం...ధర్మాగ్రహం కావాలి. ఆ ఆగ్రహంలో చెడు అంతా దహనమై.... ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే చల్లని పాలన మొదలవ్వాలని కోరుకుందాం. ఈ ఉగాది మీ ఇంటిల్లిపాదికీ శుభాలను కలిగించాలని, మీ కుటుంబ సభ్యులకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, అభివృద్ధిని అందించాలని కోరుకుంటూ... ప్రజలందరికీ చంద్రబాబు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# చేసిన తప్పులను సెట్ చేసుకుంటున్న 'సిట్'!

- కీలక పత్రాలు దగ్ధం చేస్తూ దొరికిపోయిన సిబ్బంది
- వైరల్‌గా మారిన డాక్యుమెంట్ల దహనం వీడియోలు
- జగన్ రెడ్డి ఓటమి ఖాయమవ్వడంతో కళంకిత అధికారుల్లో వణుకు
- తెలంగాణలో మాదిరి ఆధారాలను తుడిచేసే ప్రయత్నం

3



## పత్రాలు తగులబెడితే చేసిన పాపాలు పోతాయా?: లోకేష్

5

**80 కౌంట్‌డౌన్ కామెంట్రీ**



పేదలకు మంచి చేసే విషయంలో జగన్‌తో పోటీ పడేవారు దేశంలోనే లేరంటూ వైసీపీ నేత జగన్ చెప్తున్న గొప్పలు నవ్వుపుట్టిస్తున్నాయి. మీ బిడ్డకు అబద్ధాలు చెప్పడం రాదు, మోసాలు చెయ్యడం రాదంటూ చెప్తున్నపుడు వినుకొండ జనం తెగ నవ్వుకున్నారు.

నింగిలోన 'నిషేధం'..  
డిఎస్సీలు పాతాళం!  
అబద్ధాలు చేతగాని  
అమాయకుడు జలగన్న!!

జాలిపేరు జగనన్నా  
జాడ పేరు జగనన్నా!  
పంతానికి 'పింఛను'కు  
ఉరివేసెను కదరన్నా.!!

భుజంమీద భారమేసి  
నెత్తిమీద హస్తమెట్టి..  
ప్రజలందరి పీచమణచు  
భలే గొప్ప జలగన్నా!!

చెప్పనిదే చేస్తాడట  
చేసేదీ చెప్పడంట..!  
మాటమీద మడమమీద  
నిలబడునా జలగన్నా!!

-మహాదేవ

# దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు

### వారి సంక్షేమానికి మరింత ప్రాధాన్యత: చంద్రబాబు



- వివరాలు 2 పేజీలో..

### ప్రజా మేనిఫెస్టో రూపకల్పనలో
# ప్రజలకు భాగస్వామ్యం



- సలహాలు, సూచనలు ఆహ్వానించిన ఎన్డీఏ నేతలు
- వాట్సాప్ నెంబర్ 83411 30393 విడుదల

5

ప్రజలంతా ఏకమై వైసీపీని తరిమికొట్టాలి: చంద్రబాబు 2

ఉక్రోషంతోనే వైసీపీ మూకల ఉన్మాద చర్యలు!: లోకేష్ 2

తప్పుడు కేసుల ఆధారాలు చెరిపేసే కుట్ర: పట్టాభి 5

తప్పుడు కేసుల్లో కీలక పత్రాలు తగులబెట్టారు - సీఈఓకు టీడీపీ నేతల ఫిర్యాదు 6

ఉగాది పండుగ ప్రజల జీవితాల్లో ఉషస్సులు నింపాలి  
తెలుగు ప్రజలందరికీ బాలకృష్ణ శుభాకాంక్షలు 6

పాదయాత్ర హామీల అమలులో జగన్‌రెడ్డి 85% ఫెయిల్ 7

### ఇళ్లవద్దే పింఛన్లు ఇవ్వాలని ఈసీ చెప్పినా..
## అవ్వాతాతలను మండుటెండల్లో సచివాలయాలకు తిప్పారు

- ఎన్నికల లబ్ధికి శవ రాజకీయాలు చేసింది జగన్ రెడ్డే
- రాబోయే చంద్రబాబు ప్రభుత్వం రూ.4000 పింఛన్ ఇంటి వద్దే ఇస్తుంది
- ఏప్రిల్ 1 నుండే వర్తింపు
- స్పష్టం చేసిన అచ్చెన్నాయుడు

- వివరాలు 4 పేజీలో..

## రాష్ట్రంలోని మాదిగ సంఘాలన్నీ చంద్రబాబు వెంటే

- బేషరతుగా మద్దతు ప్రకటించిన సంఘాలు
- టీడీపీ సీనియర్ నేతలతో భవిష్యత్తు కార్యాచరణపై చర్చ
- చంద్రబాబుతోనే మాదిగలకు సామాజిక న్యాయం: వర్ల రామయ్య
- బ్రిటీషు పాలనను మించిపోయిన జగన్‌రెడ్డి నియంత పాలన: టీడీ జనార్ధన్

- వివరాలు 4 పేజీలో..

# దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు

## వారి సంక్షేమానికి మరింత ప్రాధాన్యత: చంద్రబాబు





అమరావతి (చైతన్యరథం): అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల పింఛన్‌ను రూ. 6 వేల రూపాయలకు పెంచుతామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో దివ్యాంగులు తనను కలిసి వారి సమస్యలపై వినతిపత్రం అందించారన్నారు. వారి కోరికపై తెలుగుదేశం-జనసేన- బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్ ఇచ్చేందుకు హామీ ఇచ్చానన్నారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా దివ్యాంగుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి, ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఏటా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించి వారిలోని ప్రతిభను గుర్తించేలా చేసాం. దివ్యాంగుల కోసం టీడీపీ అమలుచేసిన ప్రత్యేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు చెప్పారు.

## ప్రజలంతా ఏకమై వైసీపీని తరిమికొట్టాలి

- టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపు
- క్రోసూరులో పార్టీ కార్యాలయం దగ్ధంపై ఆగ్రహం
- ఓటమి ఖాయమని తేలటంతో వైసీపీ మూకలకు దిక్కుతోచటం లేదని విమర్శ

అమరావతి (చైతన్యరథం): తిరిగి అధికారంలోకి రావడం కల్ల అని అర్థమైన వైసీపీ నేతలు విచ్చలవిడిగా విధ్వంసానికి పాల్పడుతున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. క్రోసూరులో టీడీపీ కార్యాలయం దగ్ధం చేయటంపై ఆయన మండిపడ్డారు.

అధికారాన్ని కోల్పోవడం ఖాయం అని తెలిసాక వైసీపీ రౌడీమూకలకు నిద్రపట్టడం లేదన్నారు. అందుకే పిచ్చెక్కి అర్ధరాత్రి సమయంలో పల్నాడు జిల్లా, క్రోసూరులో టీడీపీ కార్యాలయానికి నిప్పు పెట్టారు.. క్రోసూరు ప్రజాగళం సభకు వచ్చిన జన స్పందన చూసి ఓర్వలేక ఈ పనిచేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజం, విధ్వంసం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం... ఇదే వైసీపీ వాళ్ళ నైజం. ప్రజలంతా ఏకమై రాజకీయాల నుంచి వైసీపీ రౌడీలను తరిమి కొట్టాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## ఉక్రోషంతోనే వైసీపీ మూకల ఉన్మాద చర్యలు!

- టీడీపీ కార్యాలయానికి నిప్పుపెట్టటంపై లోకేష్ మండిపాటు
- దాడులు, విధ్వంసాలతో ప్రజాతీర్పును మార్చలేరని స్పష్టీకరణ
- టీడీపీ కేడర్ సహనాన్ని చేతకానితనంగా భావించొద్దని హెచ్చరిక



అమరావతి (చైతన్యరథం): ఓడిపోతున్నామన్న ఉక్రోషంతోనే వైసీపీ రౌడీమూకలు ఉన్మాద చర్యలకు పాల్పడుతున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. పెద కూరపాడు నియోజకవర్గం క్రోసూరులో టీడీపీ కార్యాలయం దగ్ధం చేసిన ఘటనపై లోకేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రోసూరులో జరిగిన చంద్రబాబు ప్రజాగళం సభ జన సునామీని తలపించడంతో వైసీపీ మూకల ఉన్మాదం కట్టలు తెంచుకుంది. ఎన్నికల్లో గెలవడం అసాధ్యమని తేలిపోవడంతో అర్ధరాత్రి వేళ ఎవరూ లేని సమయంలో టీడీపీ కార్యాల యానికి నిప్పుపెట్టి రాక్షసానందం పొందారు. దాడులు, విధ్వంసంతో ప్రజాతీర్పును మార్చ లేరన్న విషయాన్ని జగన్, ఆయన సామంత రాజైన ఎమ్మెల్యే శంకర్రావు గుర్తించాలి. త్వర లో వైసీపీని జనం బంగాళాఖాతంలో కలప బోతున్నారు. క్రమశిక్షణకు మారుపేరైన టీడీపీ కేడర్ సహనాన్ని చేతగానితనంగా భావించవద్దు.ప్రశాంత వాతావరణంలో ఎన్ని కల క్రతువును నిర్వహించాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది. పోలీసులు తక్షణమే స్పందించి క్రోసూరు ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లోకేష్ డిమాండ్ చేశారు.

## పత్రాలు తగులబెడితే చేసిన పాపాలు పోతాయా?

- చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదు
- మా కుటుంబంపై బురద జల్లేందుకు వ్యక్తిగత సమాచారం సేకరించిన సీఐడీ
- చేసిన తప్పులు కప్పిపుచ్చుకునేందుకు పత్రాలు దగ్ధం
- సిట్ కార్యాలయంలో పత్రాలు కాల్చివేతపై లోకేష్ ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం): పత్రాలు తగులబెట్టినంత మాత్రాన సీఐడీ అధికారులు చేసిన పాపాలు మాసిపోతాయా అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. తాడేపల్లి సిట్ కార్యాలయం కాంపౌండ్‌లో సోమవారం ఉదయం పలు పత్రాలను సీఐడీ సిబ్బంది దగ్ధం చేసిన ఘటనపై లోకేష్ స్పందించారు. నేర పరిశోధనపై దృష్టిసారించాల్సిన ఏపీసీఐడీ జగన్ పుణ్యమా అని క్రైమ్ ఇన్వాల్వ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌గా మారిపోయిందని మేం ఎప్పటినుంచో చెబుతున్న మాటలు నేడు నిజమయ్యాయి. రాష్ట్రంలో కొందరు ఐపీఎస్ అధికారులు తమ ఉద్యోగ ధర్మాన్ని వీడి జేపీఎస్ (జగన్ పోలీస్ సర్వీస్)గా రూపాంతరం చెందారు. మా కుటుంబంపై బురదజల్లేందుకు జగన్ ఆదేశాలతో భారీ కుట్ర జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా సీఐడీ డీఐజీ రఘురామిరెడ్డి నేతృత్వాన అనుమతులు లేకుండా వ్యక్తిగత సమాచారాన్ని సేకరించారు. జగన్ ప్రభుత్వానికి అంతిమ ఘడియలు సమీపించాయని తెలిసిపోవడంతో చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు అ పత్రాలను తగులబెడుతున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మూలస్తంభాలుగా నిలవాల్సిన కొందరు ఐపీఎస్ లు ఇంతటి బరితెగింపునకు పాల్పడటం దేశచరిత్రలో ఇదే ప్రథమం. పత్రాలు తగలబెడితే పాపాలు పోతాయా? చట్టాన్ని ఉల్లంఘించి చేసిన తప్పుకు మూల్యం చెల్లించుకోక తప్పదని లోకేష్ హెచ్చరించారు.

## జగన్ అండతోనే ఆదివాసీలపై అనంతబాబు దమనకాండ!

### - యువనేత లోకేష్ ధ్వజం

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండతోనే గిరిజనులపై ఎమ్మెల్సీ అనంతబాబు దాష్టీకాలు కొనసాగుతున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ ఆత్మబంధువు, వైసీపీ ఎమ్మెల్సీ గంజాయి అనంతబాబు చేష్టలు చూస్తుంటే కుక్కతోక వంకర అనే సామెత గుర్తొస్తోందని ధ్వజమెత్తారు. దళితడ్రైవర్ సుబ్రహ్మణ్యంను హతమార్చి డోర్ డెలివరీ చేసిన ఘటనపై రాజమండ్రి సెంట్రల్ జైలులో చిప్పకూడు తిన్నా అనంతబాబుకు బుద్ధిరాలేదని ఒక ప్రకటనలో లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత సమాజంలో ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతున్నా అయనలో ఏమాత్రం పరివర్తన కన్పించడం లేదు. పోలవరం నిర్వాసితుల పరిహారంపై ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించిన నేరానికి కూనవరం మండలం కూటూరులో ఆదివాసీ సోదరులపై గన్‌మ్యాన్‌తో దాడిచేయించి మరోమారు తన రాక్షస ప్రవృత్తిని చాటుకున్నారు. ఎస్సీ, ఎస్టీ సోదరులపై దమనకాండ సాగిస్తున్న అనంతబాబుతోపాటు అతడ్ని పెంచి పోషిస్తున్న తాడేపల్లి ప్యాలెస్ ను బద్దలుగొట్టడానికి 5కోట్లమంది ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని జగన్ గుర్తించాలని లోకేష్ హెచ్చరించారు.

## భారీగా ఆభరణాల స్వాధీనం

ఏలూరు: ఏలూరు జిల్లాలో భారీగా బంగారం, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెదపాడు మండలం కలపర్రు టోల్ ప్లాజా వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో భాగంగా ఓ కారులో 50కేజీలకు పైగా ఆభరణాలను గుర్తించారు. వీటిలో సుమారు 22 కేజీల బంగారం, 31 కేజీల వెండి ఉన్నాయి.

పెదవేగి సీఐ శ్రీనివాస్‌కుమార్ మాట్లాడు తూ విజయవాడ నుంచి భీమవరానికి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వాటికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేశామన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు హనుమాన్ జంక్షన్ నుంచి వాహనంలో తరలిస్తున్న రూ. 15లక్షల నగదును సీజ్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును పీఎస్‌కు తరలించినట్లు తెలిపారు.కోరారు.

## టూకీగా..

### వైసీపీకి మాజీ మంత్రి శమంతకమణి రాజీనామా

[illegible]

### కవితకు తీవ్ర నిరాశ.. బెయిల్ నిరాకరించిన కోర్టు

[illegible]

### కృష్ణా జలాల వివాదంలో ఏపీ వినతిని తోసిపుచ్చిన ట్రిబ్యునల్

[illegible]

# చేసిన తప్పులను సెట్ చేసుకుంటున్న 'సిట్'!

- కీలక పత్రాలు దగ్ధం చేస్తూ దొరికిపోయిన సిబ్బంది
- వైరల్‌గా మారిన డాక్యుమెంట్ల దహనం వీడియోలు
- జగన్ రెడ్డి ఓటమి ఖాయమవ్వడంతో కళంకిత అధికారుల్లో వణుకు
- తెలంగాణలో మాదిరి ఆధారాలను తుడిచేసే ప్రయత్నం

అమరావతి, చైతన్యరథం: [illegible]

**ఆ పత్రాలను ఎందుకు దగ్ధం చేశారు?**

[illegible]

**చంద్రబాబు, లోకేష్ లక్ష్యంగా సీఐడీ తప్పుడు కేసులు**

[illegible]

**తెలంగాణ సీన్ రిపీట్**

[illegible]

**ఆ డాక్యుమెంట్స్ అత్యంత ప్రాధాన్యమైనవి: సీఐడీకి హెరిటేజ్ కంపెనీ సెక్రటరీ లేఖ**

[illegible]

# జనసేన పార్టీకి చిరంజీవి భారీ విరాళం

**రూ.5 కోట్ల చెక్ పవన్‌కు అందజేత**

హైదరాబాద్: [illegible]



# హెరిటేజ్ పత్రాల దగ్ధంపై ఈసీ విచారణ జరిపించాలి

*- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్*

అమరావతి(చైతన్యరథం): [illegible]

చైతన్యరథం

## ఇళ్లవద్దే పింఛన్లు ఇవ్వాలని ఈసీ చెప్పినా..

# అవ్వాతాతలను మండుటెండల్లో సచివాలయాలకు తిప్పారు

- ఎన్నికల లబ్ధికి శవ రాజకీయాలు చేసింది జగన్ రెడ్డే
- రాబోయే చంద్రబాబు ప్రభుత్వం రూ.4000 పింఛన్ ఇంటి వద్దే ఇస్తుంది
- ఏప్రిల్ 1 నుండే వర్తింపు
- స్పష్టం చేసిన అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): ఇళ్లవద్దనే పింఛన్లు ఇవ్వాలని ఎన్నికల సంఘం చెప్పినా జగన్‌రెడ్డి రాజకీయ లబ్ధి కోసం వృద్ధులను మండుటెండల్లో సచివాలయాల వద్దకు పలుమార్లు తిప్పించారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ప్రకాశం జిల్లా దర్శిలో పింఛన్ దారులతో జగన్‌రెడ్డి ఆడించిన డ్రామా, చెప్పించిన అబద్దాలు న భూతో.. న భవిష్యతి అన్నట్లుందని విమర్శించారు. అధికారంలోకి రాగానే రూ.3000 పింఛన్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక వాయిదాలు పెట్టి ఒక్కో పింఛన్ దారుడికి రూ.32 వేలు జగన్‌రెడ్డి ఎగ్గొట్టారని సోమవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. అసలు పింఛన్‌ను ప్రారంభించిందే తెలుగుదేశం పార్టీ అన్నారు. నాడు ఎన్టీఆర్ రూ.30తో పింఛన్ ప్రారంభిస్తే, చంద్రబాబు తొలుత రూ.75కి, ఆ తర్వాత రూ.200 నుండి రూ.2000కి పెంచారు. ఛార్జీలు, పన్నులు, ధరలు పెంచకుండా చంద్రబాబు రూ.1800 పింఛన్ పెంచారు. టీడీపీ అధికారంలోకి వచ్చే నాటికి 39 లక్షల పెన్షన్లు ఉంటే, ఐదేళ్లలో 21 లక్షల కొత్త పెన్షన్లు ఇచ్చి 2019 నాటికి 54.25 లక్షలకు చేర్చారు. కొత్తగా కిడ్నీ, తలసేమియా రోగులు, హిజ్రాలు, మత్స్యకారులు, కల్లుగీత, చేనేత కార్మికులు, డప్పు కళాకారులు, చర్మ కారులకు పింఛన్లు అమలు చేసి ఆర్థికంగా తోడ్పాటు అందించారు. జగన్ రెడ్డి ఐదేళ్లలో కొత్తగా పెంచిన లబ్ధిదారులు కేవలం 10 లక్షలు మాత్రమే. ఇలా పింఛన్ల సంఖ్యపై కూడా మభ్యపెట్టి మోసపూరిత రాజకీయం చేస్తూ ప్రజల్ని ఏమార్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. పింఛన్ దారులపై చిత్తశుద్ధి లేకుండా.. వాలంటీర్లతో రాజకీయం చేస్తున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం తిరిగి రాదనే విషయం అర్థమై ఆయన ఒత్తిడి చేసినా 97% మంది వాలంటీర్లు రాజీనామా చేయబోమని అడ్డం తిరిగారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దనే పింఛన్లు పంపిణీ



చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించినా, ఆ విధంగా చర్యలు తీసుకోకుండా, కావాలనే వైసీపీ నేతలతో పింఛన్‌దార్లతో ర్యాలీలు చేయించారు. వృద్ధులు, దివ్యాంగులను మండుటెండలో రోడ్లపై మంచాలపై, వీల్‌ఛైర్లలో తీసుకొచ్చి ఊరేగింపులు చేశారు. వాలంటీర్లు లేకపోతే అసలు ప్రభుత్వ యంత్రాంగం ఏమీ చేయలేదనేలా అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ మొట్టికాయలు వేయడంతో సచివాలయ సిబ్బందితో రెండు రోజుల్లోనే పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు. అదే పని ముందే ఎందుకు చేయలేదు? రూ.13 వేల కోట్ల ప్రభుత్వ నిధులు సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టడంతో ఖజానాలో నిధులు లేకపోవడం వల్లనే ఒకటో తేదీన పింఛన్లు ఇవ్వలేదు. 3వ తేదీన అప్పు తెచ్చి 4వ తేదీన పింఛన్లు ప్రారంభించారు. వాలంటీర్లను ఎన్నికల సంఘం ఎందుకు పక్కన పెట్టిందో సమాధానం చెప్పకుండా, తప్పుదోవ పట్టించి ప్రజల్ని ఏమార్చే ప్రయత్నం చేయడానికి జగన్ రెడ్డి సిగ్గుపడాలి. అనారోగ్యంతో చనిపోయిన వృద్ధురాలితో జగన్ రెడ్డి రాజకీయం చేయబోతే ప్రజలు చీవాట్లు పెట్టి మంత్రి జోగి రమేష్‌ను తరిమికొట్టారు. రాబోయే చంద్రబాబు ప్రభుత్వం ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల పింఛన్‌ను పెంచిన మొత్తంతో కలిపి జులైలో రూ.7000 ఇంటి వద్దనే అందించబోతున్నారు. జగన్ రెడ్డి మొసలి కన్నీరు, అబద్ధపు ప్రచారాలను పింఛన్ దారులు నమ్మనందునే వైసీపీ శవ రాజకీయాలను తిప్పికొట్టారు. జగన్ రెడ్డి శవ రాజకీయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలోని మాదిగ సంఘాలన్నీ చంద్రబాబు వెంటే

## బేషరతుగా మద్దతు ప్రకటించిన సంఘాలు



- టీడీపీ సీనియర్ నేతలతో భవిష్యత్తు కార్యాచరణపై చర్చ
- చంద్రబాబుతోనే మాదిగలకు సామాజిక న్యాయం: వర్ల రామయ్య
- బ్రిటీషు పాలనను మించిపోయిన జగన్‌రెడ్డి నియంత పాలన: టీడీ జనార్ధన్

అమరావతి (చైతన్యరథం): గతంలో 2000-04 మధ్య కాలంలో సామాజిక న్యాయమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ ద్వారా ఎంతో మంది మాదిగ బిడ్డలు ఉద్యోగ అవకాశాలు పొందారని, మరలా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే మాదిగలకు న్యాయం జరుగుతుందని మాదిగ సంఘాలు బేషరతుగా చంద్రబాబు నాయుడికి మద్దతు తెలిపాయి. శుక్రవారం పాలకొల్లులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును కలిసి మద్దతు తెలిపిన మాదిగ సంఘాల నాయకులు ఆదివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీకి పనిచేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. టీడీపీకి మద్దతుగా ఏకతాటిపైకి వచ్చిన మాదిగ సంఘాలన్నీ సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మరోసారి సమావేశమై భవిష్యత్తు కార్యాచరణపై చర్చించాయి. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టీడీ జనార్ధన్‌లు పాల్గొన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల నేపథ్యంలో జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడేందుకు మాదిగ సమాజానికి చేరవేయాల్సిన ప్రచారాంశాలు, భవిష్యత్తు కార్యాచరణపై లోతుగా చర్చించారు. ఈ సమావేశంలో మాదిగ సంఘాల నాయకులు మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు మాదిగల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మాదిగలకు జరిగిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి రాక్షస పరిపాలనకు చరమగీతం పాడాలని, వైసీపీ అప్రజాస్వామిక ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని, అందుకు జగన్‌రెడ్డి పాలనలో దళితులకు జరిగిన అన్యాయాలను, అక్రమాలను మాదిగ ప్రజానీకానికి తెలియజేసి వారిని చైతన్యం చేస్తామని ముక్తకంఠంతో చెప్పారు. జగన్‌రెడ్డి రాక్షస పాలనను తరిమికొట్టే మహాయజ్ఞంలో మేము సైతం భాగస్వాములు అవుతాం అంటూ స్వచ్ఛందంగా అనేక సంఘాలు ముందుకు వస్తున్నాయని, వారందరినీ కలుపుకుని జగన్ రెడ్డి పాలనకు సమాధికడతామన్నారు.

### మాల, మాదిగలకు సమన్యాయం

సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ.. టీడీపీకి సాంప్రదాయంగా మద్దతు ఇస్తున్న సామాజిక వర్గాలలో మాదిగలు ప్రధానమైన వర్గమన్నారు. చంద్రబాబు నాయుడు ఈసారి సీట్ల కేటాయింపులో సైతం దళితులలోని రెండు ప్రధాన వర్గాలైన మాలలు, మాదిగలకు సమ న్యాయం చేశారని..మాదిగలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చంద్రబాబునాయుడు అనేక రాజ్యాంగ బద్ధ పదవులను మాదిగ సామాజిక వర్గానికి ఇచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నారని భరోసానిచ్చారు.

### సెక్రటేరియట్ సైతం తాకట్టుపెట్టిన దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి

టీడీ జనార్ధన్ మాట్లాడుతూ..జగన్‌రెడ్డి నిరంకుశ పాలన బ్రిటీష్ వలస పాలనను మించిపోయిందని, దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశాడని విమర్శించారు. జగన్ రెడ్డి దళితులకు నాసిరకం మద్యం పోసి వేలాది కోట్లు దోపిడీకి పాల్పడటమే కాకుండా 30 లక్షల మందిని అనారోగ్యం పాలు చేశాడన్నారు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకున్న జగన్ రెడ్డి నియంతలా మారి సామాన్యుడి వాక్ స్వాతంత్ర్యపు హక్కును సైతం హరించాడని ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం ఏ సెక్రటరియేట్‌లో కూర్చుని పాలన సాగిస్తున్నాడో దానిని సైతం తాకట్టు పెట్టిన దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి దేశంలో జగన్ రెడ్డి మాత్రమేనని ఎద్దేవా చేశారు. దళితులకు రాజ్యాంగబద్ధ హక్కులు, మాదిగలకు సామాజిక న్యాయం జరగాలంటే అందరం కలిసి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అధిక ధరలతో సామాన్యుడి నడ్డివిరిచిన జగన్ రెడ్డి తన ఆస్తులను మాత్రం దివాలా స్థాయి నుంచి లక్షలాది కోట్లకు పెంచుకున్నారన్నారు. జగన్ రెడ్డికి ఇల్లు లేని నగరం దేశంలో లేదని, వివిధ నగరాల్లో వందలాది ఎకరాల్లో ఇళ్లు నిర్మించుకున్న జగన్ రెడ్డి సామన్యుడికి మాత్రం సెంటు స్థలం చాలన్నట్లు వివక్షపూరితంగా వ్యవహరించాడన్నారు. కార్యక్రమంలో మాదిగ సంఘాల నాయకులు ఏపీఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పేరిపోగు వెంకటేశ్వర్‌రావు మాదిగ, ప్రకాష్ మాదిగ, కొదమల జెంటిమెన్ మాదిగ, పొన్నికంటి రమేష్ మాదిగ, వేజెండ్ల సుబ్బారావు మాదిగ, కలపల సురేష్ మాదిగ, టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్, గిరిజన నాయకులు అనుముల వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా మేనిఫెస్టో రూపకల్పనలో ప్రజలకు భాగస్వామ్యం



- సలహాలు, సూచనలు ఆహ్వానించిన ఎన్డీఏ నేతలు
- వాట్సాప్ నెంబర్ 83411 30393 విడుదల
- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా మేనిఫెస్టో: వర్ల రామయ్య

అమరావతి (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీలో టీడీపీ, జనసేన, భాజపా కూటమి సంయుక్తంగా విడుదల చేయనున్న 'ప్రజా మేనిఫెస్టో' రూపకల్పనలో ప్రజలను కూడా భాగం చేస్తోంది. మేనిఫెస్టోలో రూపొందించే అంశాలపై ప్రజల నుండి సలహాలను, సూచనలను స్వీకరించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు 8341130393 నంబర్‌కు సూచనలను పంపాలని కూటమి నేతలు తెలిపారు. ఏపీలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ఎన్డీఏ కూటమి అజెండా అని తెలిపారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, పార్టీ సీనియర్ నేత టీడీ జనార్థన్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మేనిఫెస్టో కమిటీ సభ్యుడు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్, జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులు లంకా దినకర్‌లు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం వాట్సాప్ నెంబర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ రాక్షస పాలను అంతం చేయడమే కూటమి లక్ష్యమన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసింది రాక్షసుడిని రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకేనన్నారు. ప్రజా పాలనకోసం కోసమే కూటమి ఏర్పడిందన్నారు. కూటమికి ప్రజా మద్దతు పెద్దఎత్తున ఉందని... కూటమి సభలకు తండోపతండాలుగా వస్తున్న జనమే ఇందుకు నిదర్శనమన్నారు. కూటమి మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేదిగా ఉంటుందన్నారు. చంద్రబాబు ఆదేశం ప్రకారం ప్రజా అభిప్రాయం కోసం వాట్సాప్ నెంబర్ ను 8341130393 ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు వారి అభిప్రాయాలు తెలియజేస్తే గౌరవంగా స్వీకరిస్తామని పేర్కొన్నారు. వచ్చినవాటిలో మంచి అభిప్రాయాలను మేనిఫెస్టోలో పొందుపరుస్తామని తెలిపారు. కూటమి విజయం కోసం, రాక్షసుడిని తరిమి కొట్టేందుకు ప్రజలు తమ అమూల్యమైన అభిప్రాయాలు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. రాక్షస పాలనను అరికట్టేందుకు కూటమి చేస్తున్న మహాయజ్ఞంలో ప్రజలు కూడా భాగస్వామ్యం తీసుకోవాలని వర్ల రామయ్య కోరారు.

### రాష్ట్ర ప్రయోజనాల కోసమే: గాదె

జనసేన నాయకుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం కూటమి ఏర్పడిందని... రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి నేతలు పనిచేస్తున్నారన్నారు. అందుకే ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా మేనిఫెస్టోను రూపొందిస్తున్నట్లు తెలిపారు. దానికోసం ప్రజలను నుండి అభిప్రాయాలను సేకరించేందుకు వాట్సప్ నెంబర్ ను షేర్ చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ అభిప్రాయాలను తెలిపి ప్రజా మేనిఫెస్టోలో భాగస్వాములు కావాలని కోరారు.

### రాక్షస సంహారం కోసమే: లంకా

బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఫలాలు చిట్టచివరి వ్యక్తికి అందించడమే కూటమి లక్ష్యమన్నారు. వికసిత్ భారత్ సుసాధ్యం అయ్యేది వికసిత్ ఆంధ్రప్రదేశ్‌తోనేనని తెలిపారు. దుర్యోధన, నరకాసురుడిలాంటి జగన్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసమే ప్రజా మేనిఫెస్టోను తయారు చేస్తున్నామని తెలియజేశారు. విద్రోహ పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు ఏకం కావాలని కోరారు. రాక్షస సంహారం కోసం అవతరించిన త్రిమూర్తులుగా కూటమి జనం ముందుకు వస్తుందని తెలిపారు. ప్రజా మేనిఫెస్టో కోసం, ప్రజల నుండి అభిప్రయాలను సేకరించేందుకు వాట్సప్ నెంబర్ ను విడుదల చేసినట్లు చెప్పారు.

# తప్పుడు కేసుల ఆధారాలు చెరిపేసే కుట్ర

## సిట్ కార్యాలయంలో పత్రాల దగ్ధంపై మండిపడ్డ పట్టాభి

- నమ్మశక్యంగా లేని సీఐడీ అధికారుల వివరణ
- జగన్‌కు ఓటమి తప్పదని తెలిసి అక్రమార్కులైన అధికారుల్లో మొదలైన భయం
- ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక పత్రాలు మాయం చేసే అవకాశం
- ఈసీ గట్టి నిఘా ఏర్పాటు చేయాలి



అమరావతి (చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఓటమి తథ్యమని నిర్ధారణకు వచ్చిన సీఐడీ అధికారులు గతంలో చంద్రబాబు, లోకేష్‌లపై నమోదు చేసిన తప్పుడు కేసుల కోసం సృష్టించిన ఫేక్ డాక్యుమెంట్లను దగ్ధం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. ప్రభుత్వం మారాక ఈ తప్పుడు పత్రాలపై విచారణ జరుగుతుందనే భయంతోనే వాటిని దగ్ధం చేశారని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో పట్టాభి మాట్లాడుతూ ఈ పత్రాల దగ్ధంపై సీఐడీ అధికారులు ఇచ్చిన వివరణ హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇదే మాదిరిగా సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక పత్రాలను మాయం చేసే అవకాశం ఉన్నందున ఆయా కార్యాలయాల వద్ద ఎన్నికల సంఘం గట్టి నిఘా ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని కోరారు.

### సాక్ష్యాలు రూపుమాపే కుట్ర

సిట్ కార్యాలయం వద్ద హెరిటేజ్‌కు సంబంధించిన పత్రాలను కట్టలు కట్టలు తగలబెడుతూ అధికారులు అడ్డంగా దొరికారు. తాము నమోదు చేసిన తప్పుడు కేసుల కోసం సృష్టించిన ఫేక్ డాక్యుమెంట్లను ఎలా తగలబెట్టింది రాష్ట్ర ప్రజలందరూ చూశారు. అసలు హెరిటేజ్ డాక్యుమెంట్లను ఎందుకు తగలబెట్టాల్సి వచ్చింది? గతంలో చంద్రబాబు మొదలుకొని లోకేష్, అచ్చెన్నాయుడు, ధూళిపాళ్ల నరేంద్ర, దేవినేని ఉమా తదితరులపైన తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపారు. ఆ కేసులకు సంబంధించి తాము చేస్తున్న నిరాధారమైన ఆరోపణలు బలపర్చడానికి అనేక ఫేక్ డాక్యుమెంట్లను సైతం సిట్, సీఐడీ అధికారులు సృష్టించారు. అటువంటి ఫేక్ డాక్యుమెంట్లను సిట్ కార్యాలయం వద్ద తగలబెట్టారు. గతంలో నమోదు చేసినవన్నీ తప్పుడు కేసులు కాబట్టే అవి న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఈ ఫేక్ ప్రభుత్వం కింద రఘురామ రెడ్డి వంటి కొంత మంది ఐపీఎస్ అధికారులు ఊడిగం చేస్తూ.. ఇటువంటి తప్పుడు పనులకు పాల్పడుతున్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజల చేతిలో ఘోర ఓటమి తప్పదని తెలిసి తాము చేసిన చట్ట వ్యతిరేక పనులకు సంబంధించిన సాక్ష్యాలను రూపు మాపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కూటమి అధికారంలోకి వస్తే చంద్రబాబు, లోకేష్ తదితరులపై మోపిన తప్పుడు కేసులు, ఫేక్ డాక్యుమెంట్లపై విచారణ జరుగుతుందని భయం ఏర్పడింది. అందుకే ఫేక్ డాక్యుమెంట్లు లేకుండా చేసేందుకు సిట్ అధిపతి కొల్లి రఘురామ రెడ్డి, పోలీసు అధికారులు కుట్ర పన్నారని పట్టాభి విమర్శించారు.

### ఈసీ గట్టి నిఘా ఏర్పాటు చేయాలి

డాక్యుమెంట్ల దగ్ధంపై సీఐడీ, సిట్ అధికారుల వివరణ హాస్యాస్పదంగా ఉంది. ప్రింటింగ్ లోపాలతో పనికిరాకుండా పోయిన వృథా పత్రాలను మాత్రమే దగ్ధం చేశామని అధికారులు చెప్పిన మాటలు నమ్మశక్యంగా లేవన్నారు. జిరాక్స్ మిషన్‌లో ఇరుక్కుపోయిన పేపర్లు, ప్రింటర్‌లో ఇంక్ అయిపోయి అస్పష్టంగా ప్రింట్ అయిన పత్రాలు అంటూ అధికారలు రకరకాల కారణాలు చెప్పడం నిజంగా సిగ్గుచేటు. ప్రింటింగ్ సరిగా రాని పత్రాలను తక్షణం చెత్త బుట్టలో వేస్తాం. అంతే కానీ.. వాటిని నెలలపాటు భద్రపరిచి ఆ తరువాత తగులబెడతారా ? ఇంతకంటే విడ్డూరమైన వాదన మరొకటి ఉంటుందా? చంద్రబాబు, లోకేష్‌లపై మోపిన తప్పుడు కేసులకు సంబంధించిన ఫేక్ డాక్యుమెంట్లు బయట పడితే మూల్యం చెల్లించుకోక తప్పదనే జగన్ సేవలో తరిస్తున్న అధికారులు వాటిని తగులబెట్టించారు. ఫెక్ డాక్యుమెంట్ల దగ్ధాన్ని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాం. డాక్యుమెంట్ల దగ్ధంపై ఈసీ లోతైన విచారణ చేయాలి. సైకో పాలనలో సెక్రటేరియట్‌లో ఉన్న ఫైళ్లకు కూడా నేడు భద్రత లేదు. ప్రధానమైన ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం ఇదే విధంగా ఫైళ్ల దగ్ధం కావని గ్యారెంటీ ఏంటి? అందుకే తక్షణం సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద కేంద్ర ఎన్నికల కమిషన్ గట్టి నిఘా ఏర్పాటు చేసి భద్రత కల్పించాలి. బాబాయి గొడ్డలివేటు రక్తపు మరకలను రూపుమాపి సాక్ష్యాలను చెరిపి వేయించిన జగన్ రెడ్డి అదేవిధంగా చంద్రబాబు, లోకేష్ తదితరులపై ఉద్దేశపూర్వకంగా పెట్టించిన తప్పుడు కేసుల ఫేక్ డాక్యుమెంట్లను ఇతర సాక్ష్యాధారాలను రూపుమాపుతున్నాడు. సాక్ష్యాలను రూపు మాపడంలో తాడేపల్లి సైకో గతంలోనే పీహెడీ తీసుకున్న విషయం మనకు తెలిసిందే. ఆ ప్రావీణ్యంతోనే ఈ ఐదు సంవత్సరాలకాలంలో మద్యం, ఇసుక, మైనింగ్ తదితర వ్యవహారాల్లో తాను దోచుకున్న లక్షల కోట్లకు సంబంధించిన అనేక సాక్ష్యాలను సెక్రటేరియట్, ప్రభుత్వ కార్యలయాల్లో రూపు మాపే కార్యక్రమానికి తెరలేపాడు. ఈ మొత్తం వ్యవహారాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకు వెళ్లి కఠిన చర్యలకు పట్టుబడతాం. లక్షల కోట్ల దోపిడీకి సంబంధించిన కీలక డాక్యుమెంట్లను మాయం చేసేందుకు జరుగుతున్న ఈ కుట్రను అడ్డుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. ఈ కుట్రకు ప్రత్యక్ష ఉదాహరణే సిట్ కార్యాయం వద్ద ఫైళ్ల దగ్ధం. హెరిటేజ్ ఫైళ్ల దగ్ధంపై ఎన్నికల సంఘం లోతైన విచారణ చేపట్టాలి. వైసీపీ కోసం తప్పుడు పనులు చేస్తున్న అధికారులకు కచ్చితంగా శిక్ష తప్పదు. ఇకనైనా అధికారులు పద్ధతి మార్చుకోవాలి. రెడ్ బుక్ లో పేరు ఉన్న ప్రతి అధికారిపై చర్యలు ఉంటాయని పట్టాభి హెచ్చరించారు.

చైతన్యరథం

# తప్పుడు కేసుల్లో కీలక పత్రాలు తగులబెట్టారు

## సిట్ కార్యాలయంలో పత్రాల కాల్చివేతపై సీఈఓకు టీడీపీ నేతల ఫిర్యాదు

- క్రోసూరులో టీడీపీ కార్యాలయం దగ్ధంపైనా ఫిర్యాదు
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్లకు ఈసీ భద్రత కల్పించాలి
- ఓటమి భయంతోనే వైసీపీ మూకల దుశ్చర్య: వర్ల
- రఘురామిరెడ్డి అత్యుత్సాహం: దేవినేని



అమరావతి (చైతన్యరథం): సిట్ కార్యాలయంలో హెరిటేజ్‌కు సంబంధించిన కీలక పత్రాల దహనం, క్రోసూరులో టీడీపీ కార్యాలయం దగ్ధం వ్యవహారాలపై ఎన్నికల కమిషన్‌కు టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అదే విధంగా సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల గుర్తింపులో రాజకీయ పార్టీల అభిప్రాయాలను రిటర్నింగ్ అధికారులు తెలుసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక పత్రాలు మాయం కాకుండా గట్టి నిఘా ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. పొన్నూరులో వైసీపీ అభ్యర్థులు చర్చిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన విషయమై వీడియో ఆధారాలతో ఫిర్యాదు చేసినా రిటర్నింగ్ అధికారి నుండి స్పందన లేదని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,తదితరులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నేతలు నేతలు మాట్లాడారు.

**సీఐడీ అధికారుల కాకమ్మ కబుర్లు: వర్ల**

రాష్ట్రంలో విచిత్ర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని వర్ల రామయ్య అన్నారు. ప్రజలను రక్షించాల్సిన, సేవ చేయాల్సిన, శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులే ప్రజల మీద దౌర్జన్యం చేస్తున్నారు. తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపించారు. నేరం, తప్పులు చేసే అలవాటు లేని వ్యక్తి చంద్రబాబును, ఇన్నర్ రింగ్ రోడ్డు వంటి కొన్ని కేసుల్లో టీడీపీ యువనేత నారా లోకేష్‌ను విచారించారు. హెరిటేజ్ సంస్థకు చెందిన, భువనేశ్వరి, బ్రహ్మణిలకు సంబంధించిన కొన్ని పత్రాలు, ఐటీ వ్యవహారాల పత్రాలు కావాలంటే సమర్పించారు. కానీ నాడు సమర్పించిన పత్రాలను సోమవారం తాడేపల్లిలోని సిట్ కార్యాలయంలో తగలబెట్టారు. చంద్రబాబు, లోకేష్‌లపై తప్పుడు కేసులు పెట్టారు కాబట్టే ఆ కేసులకు సంబంధించిన కీలక పత్రాలను కాల్చేశారు. రేపు అధికారంలోకి రాగానే వీరు చేసిన తప్పులన్నింటినీ బయటపెడతామని వర్ల హెచ్చరించారు.

**ఆధారాలను చెరిపేయాలని..**

పక్క రాష్ట్రం తెలంగాణలో అధికారం చేతులు మారే సమయంలో సెక్రటేరియట్ నుంచి ఫైల్స్ మాయమైపోయాయి. ఫోన్లు ట్యాపింగ్ చేసిన చాలా మంది పెద్ద పెద్ద అధికారులు నేడు జైలులో ఉన్నారు. కొందరు సీనియర్ పోలీసులు అధికారులైతే దేశం వదిలే పారిపోయారు. తప్పు చేశారు కనుకే వారికి ఆ గతి పట్టింది. మన రాష్ట్రంలో పోలీసులను ప్రజలు అనుమానిస్తున్న తరుణంలో హెరిటేజ్‌కు సంబంధించిన పత్రాలు ఎందుకు దగ్ధం చేశారో సిట్ అధిపతి కొల్లి రఘురామిరెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా అత్యంత ముఖ్యమైన కేసుకు సంబంధించిన పలు కీలక పత్రాలను పోలీసు అధికారులు కాల్చాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? ఎప్పుడో ఐదారు నెలల క్రితం ప్రింటింగ్ మిషన్‌లో ఇరుక్కుపోయి పాడైపోయిన పత్రాలను, ప్రింటింగ్ సరిగా రాని పత్రాలను ఇప్పుడు కాల్చామంటూ రఘురామిరెడ్డి కాకమ్మ కబుర్లు చెబుతున్నారు. అందుకే ఏ కేసుకు సంబంధించిన పత్రాలు కూడా బయటి రాకుండా, వాటిని ధ్వంసం చేయకుండా చూసేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కి ఆదేశాలివ్వాలని సీఈఓకు విజ్ఞప్తి చేశాం. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈసీ గట్టి నిఘా ఏర్పాటు చేయాలని కోరాం. మేము చూపించిన వీడియో ఆధారాలను చూసి సీఈవో సైతం ఆశ్చర్యపోయారు.తప్పకుండా సీఎస్‌కు ఆదేశాలిస్తామని హామీ ఇచ్చారని వర్ల తెలిపారు.

**ఎన్ని దుర్మార్గాలు చేసినా జగన్‌రెడ్డి గెలవడు..**

క్రోసూరు ప్రజాగళం సభకు మేము ఊహించినం దానికంటే అధికంగా జనాలు తరలివచ్చారు. ఆ జన ప్రవాహాన్ని చూసిన వైకాపా నాయకులకు వణుకు మొదలైంది. అందుకే ఉక్రోషంతో మా పార్టీ కార్యాలయానికి నిప్పంటించి పూర్తిగా దగ్ధం చేశారు. మా నాయకులు వెళ్ళి ఫిర్యాదు చేస్తే పోలీసులు ఫిర్యాదును తీసుకోలేదు. ఎక్కడో ఉన్న వీఆర్వోను పిలిచి కేసు నమోదు చేశారు. పైగా అనుమానితులు ఎవరూ లేరని ఎఫ్ఐఆర్‌లో రాశారు. మా దగ్గర సీసీ ఫుటేజ్ ఉన్నా ఇంతవరకు ఏ అధికారి దాని కోసం అడగలేదు. మా పార్టీ కార్యాలయాల భద్రత విషయం డీజీపీనే చూడాలి. మరోసారి మా పార్టీ కార్యాలయాలపై దాడులు జరగకుండా చూడాలని సీఈఓను కోరాం. ఓడిపోతున్నామనే భయంతో మా కాన్వాయ్‌లు, ప్రచార వాహనాలు, పార్టీ కార్యాలయాలపై వైసీపీ మూకలు దాడులు చేస్తున్నాయి.

వరుస సంఘటనలతో భయభ్రాంతులు అవుతున్న ఓటర్ల విశ్వాసాన్ని పొందడానికి కేంద్ర పారా మిలటరీ సిబ్బందితో పల్నాడు జిల్లాలో శాంతి భద్రతలను కాపాడాలని కోరాం.

అదే విధంగా గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన హింసాత్మక సంఘటనలను దృష్టిలో ఉంచుకుని రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సమస్యాత్మక ప్రాంతాలు/బూత్‌లను గుర్తించడంలో రాజకీయ పార్టీల అభిప్రాయాలకు రిటర్నింగ్ అధికారులు అవకాశం ఇచ్చే విధంగా వారికి ఆదేశాలు జారీ చేయాలని సీఈఓను కోరాం. సమస్యాత్మక బూత్‌లకు కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసి, 100శాతం వీడియోగ్రఫీ ద్వారా స్వేచ్ఛాయుత ఎన్నికలకు అవకాశం కల్పించాలని అభ్యర్థించాం పొన్నూరులో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ, గుంటూరు లోక్‌సభ వైసీపీ అభ్యర్థి కిలారు వెంకట రోశయ్య చర్చిలో ఎన్నికల ప్రచారం నిర్వహించటంపై రిటర్నింగ్ అధికారికి పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదు. వీడియోలతో సహా ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలుతీసుకోలేదు. దీనిపై చర్యలు తీసుకోవాలని సీఈఓను కోరాం. ఎన్ని దుర్మార్గాలు చేసినా జగన్‌రెడ్డి ఓడిపోవడం ఖాయం. జూన్ 4న కొత్త ప్రభుత్వం రాబోతుంది, చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారు, తప్పు చేసిన అధికారులు శంకరగిరి మాన్యాలు పట్టటం ఖాయమని వర్ల స్పష్టం చేశారు.

**రఘురామిరెడ్డిది అత్యుత్సాహం: దేవినేని ఉమా**

సిట్ కార్యాలయంలో తగలబెట్టిన పత్రాలు ఏమిటనేది చాలా స్పష్టంగా కనపడ్డాయని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. పట్టపగలు, సిట్ కార్యాలయంలోనే చంద్రబాబు కేసుకు సంబంధించిన కీలక పత్రాలను తగలబెట్టడాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూస్తే సిట్‌చీఫ్ కొల్లి రఘురామిరెడ్డి మాత్రం నిస్సిగ్గుగా చిన్న పిల్లల మాదిరిగా తప్పుడు కారణాలు చెబుతున్నారు. జగన్‌రెడ్డి కళ్ళలో ఆనందం చూసేందుకు చంద్రబాబు అరెస్ట్ సమయంలో అత్యుత్సాహం ప్రవర్తించిన రఘురామిరెడ్డి ఇప్పుడు కూడా అదే అత్యుత్సాహాన్ని చూపాడు. పబ్లిక్ రికార్డ్స్ యాక్ట్ 1993కు విరుద్ధంగా రఘురామరెడ్డి వ్యవహరించారు. రఘురామరెడ్డి తెలివి తక్కువ పనిని, అత్యుత్సాహాన్ని ఆయన ఇచ్చిన ప్రకటనే బట్టబయలు చేసిందని దేవినేని అన్నారు.

**సచివాలయంలో వైసీపీ దొంగలున్నారు..**

ఏపీ సచివాలయంలో కూడా వైసీపీ దొంగలున్నారు. ఇదే విధంగానే కీలక ఫైళ్లను తగలబెడతారు. డిజిటల్ పేమెంట్లు లేకుండా, కేవలం నగదు చెల్లింపుల విధానంలో నేరుగా నాసిరకం మద్యం విక్రయాలు జరిగాయి. ల్యాండు, శ్యాండు, వైన్, మైన్, సెంటు పట్టాల్లో లక్షల కోట్ల రూపాయిలు దోచుకున్నారు. వాటికి సంబంధించిన ఫైళ్లను కూడా తగలబెట్టబోతున్నారని సీఈఓకు తెలిపాం. ఇటువంటి చర్యలు మరలా పునరావృతం కాకుండా సీఎస్‌కు ఆదేశాలివ్వాలని కోరామని దేవినేని తెలియజేశారు.

సీఈఓను కలిసిన వారిలో తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మం చౌదరి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు, టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కోడూరి అఖిల్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీ కృష్ణ, తదితరులు ఉన్నారు.

### ఉగాది పండుగ ప్రజల జీవితాల్లో ఉషస్సులు నింపాలి

***తెలుగు ప్రజలందరికీ బాలకృష్ణ శుభాకాంక్షలు***

అమరావతి (చైతన్యరథం): దేశ, విదేశాల్లోని తెలుగువారందరికీ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో ఉషస్సులు నింపాలి. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించేలా శుభాలు కల్పించాలి. మన పండుగలు తెలుగు సాంప్రదాయాలు, ఆచార సంస్కృతులతో అనుసంధానమై ఉండాలి. తెలుగువారి అస్తిత్వానికి చిరునామాగా నిలిచే వ్యవసాయ రంగం మరింత పురోభివృద్ధి సాధించాలి. ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి జీవితం వసంత రుతువులో చిగురులా చిగురించాలని బాలకృష్ణ ఆకాంక్షించారు.

## సీఎం పర్యటన సందర్భంగా చెట్ల నరికివేత చట్టాల ఉల్లంఘనే

- బాధ్యులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి
- నష్ట పరిహారం వసూలు చేయాలి
- సీఈఓకు టీడీపీ లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినతి

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా పెద్దసంఖ్యలో చెట్లు నరికివేసిన అధికారులు, వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగులూరి హరిబాబు డిమాండ్ చేశారు. వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుని, నష్ట పరిహారం వసూలు చేయాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనాను సోమవారం కలిసి హరిబాబు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యకుడు జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్న మేమంతా సిద్ధం సభల ఏర్పాట్ల సందర్భంగా ప్రకాశం జిల్లా కనిగిరి, తిరుపతి జిల్లా రేణిగుంట ప్రాంతాల్లో చెట్లను పూర్తిగా నరికివేసి, పర్యావరణానికి తీవ్ర నష్టం, హాని కలిగించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి బాధ్యులైన వైసీపీ నాయకులపై, ఇతర ప్రభుత్వ ఉద్యోగులపై, చెట్ల నరికివేతను నిలువరించకుండా సహకరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి నుండి నష్ట పరిహారాన్ని రాబట్టి, ఆ నష్టపరిహారాన్ని చెట్లను పెంచేందుకు ఉపయోగించి, పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూరించాలని, పర్యావరణ చట్టాలను గౌరవించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. చెట్ల నరికివేతను నేరంగా పరిగణిస్తూ, చెట్లను మరింత ఎక్కువగా పెంచాలని పర్యావరణ చట్టాలు చెబుతుంటే చట్టాలను పరిరక్షిస్తామని ప్రమాణం చేసిన పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసీపీ నాయకులు నిర్లజ్జగా చట్టాలను ఉల్లంఘించి, ప్రజలకు చట్టాలపై నమ్మకాన్ని పోగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నందున వారిపై తగు చర్యలు తీసుకొని, చట్టపరంగా కేసులు కట్టి, వారి నుండి నష్ట పరిహారాన్ని రాబట్టి, పర్యావరణ పరిరక్షణకు ఆ మొత్తాన్ని వినియోగించాలన్నారు. ఇటువంటి చర్యలు ఇకపై జరగకుండా ఆదేశించాలని సీఈఓను హరిబాబు కోరారు.

### ఏపీలో ఇటీవల బదిలీ చేసిన
## ఐఏఎస్‌లకు పోస్టింగులు

అమరావతి: ఏపీలో ఇటీవల పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి, కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబులకు ఈసీ ఆదేశాలతో స్థాన చలనం కలిగింది. ఇప్పుడు ఆ ముగ్గురికీ ఎన్నికలతో సంబంధం లేని విధులు కేటాయిం చాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసీ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం విధులు కేటాయించింది. లక్ష్మీషాను ఆరోగ్య శ్రీ ట్రస్టు సీఈవోగా నియమించింది. గౌతమిని టీటీడీ జేఈవోగా, రాజబాబును స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీగా నియమించింది. పలువురు ఇతర ఐఏఎస్ లను కూడా వివిధ పదవుల్లో నియమించింది. మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ గా అంబేద్కర్ ను, పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీగా వెంకట్రామిరెడ్డిని, సీసీఎల్ఏ కార్యదర్శిగా ప్రభాకర్ రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

### యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే

## చంద్రబాబునాయుడుతోనే సాధ్యం

పొడపాటి తేజస్వి, గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని తెలుగు ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు పొడపాటి తేజస్వి, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి పేర్కొన్నారు. గుంటూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఫస్ట్ టైం ఓటర్స్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మోసపూరిత మాయ మాటలతో యువతను మోసం చేసి అధికారం చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో యువతకు ఉపాధి కల్పించలేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయలేదని తెలిపారు. రాష్ట్రానికి ఎటువంటి పరిశ్రమలు తీసుకురాకుండా, జే-టాక్స్ పేరుతో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా చేసాడని విమర్శించారు. అధికారం చేపట్టిన వెంటనే నిరుద్యోగులకు 5 లక్షల ఉద్యోగాలు కల్పి స్తానని హామీలు ఇచ్చి, ఫిష్ మార్కెట్లు, మటన్ షాపులో, బ్రాందీ షాపుల్లో ఉద్యోగాలంటూ యువత భవిష్యత్తును నాశనం చేశాడన్నారు. రాబోయే ఎన్నికల తరువాత టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, తమ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులకు అవసరమైన ఉద్యోగ కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో యువతీ యువకులు ప్రతీఒక్కరూ మై ఫస్ట్ ఓట్ ఫర్ చంద్రబాబు నినాదంతో సంసిద్ధం కావాలని కోరారు.

### నెంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అయిన

## సిట్ ఆఫీసులో పత్రాల దహనం

అమరావతి: తాడేపల్లిలోని సిట్ కార్యాలయంలో పత్రాలను దగ్ధం చేసిన ఘటనపై ఎక్స్‌లో నెటిజన్లు జగన్‌కు వ్యతిరేకంగా పోస్టులు హోరెత్తించారు. తప్పుడుపత్రాలను జగన్ ధ్వంసం చేయిస్తున్నాడంటూ JaganDestroyingFakeDocuments హష్ ట్యాగ్ దేశ వ్యాప్తంగా నెంబర్ 1 లో ట్రెండ్ అయింది. తాడేపల్లి సిట్ కార్యాలయంలో చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులపై నమోదు చేసిన అక్రమ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు సీఐడీ అధికారులు దగ్ధం చేసిన వీడియోలు బయటకు వచ్చి తీవ్ర స్థాయిలో సంచలనం సృష్టించాయి. జగన్ తప్పుడు కేసులతో రాజకీయ కక్ష సాధించాడని అందుకే నేడు ఆధారాలను ధ్వంసం చేస్తున్నారంటూ నెటిజన్లు వేల సంఖ్యలో ట్వీట్లు వేశారు. ఇది ఇలా ఉండగా ఏది ఏమైనా తప్పు చేసిన వారెవరినీ వదిలేది లేదని టీడీపీ నేతలు స్పష్టం చేస్తున్నారు.

## పాదయాత్ర హామీల అమలులో

# జగన్‌రెడ్డి 85% ఫెయిల్

### 730 హామీలలో అమలు చేసింది 109 అంటే 15% మాత్రమే...



తాను 99.5% హామీలు అమలు చేశానని ప్రతి సభలో జగన్‌రెడ్డి పదేపదే అబద్ధాల డబ్బా కొడుతున్నాడు. వెబ్‌సైట్ నుంచి టీడీపీ మేనిఫెస్టో తొలగించారని చెప్పిన అబద్ధమే వందసార్లు చెబుతున్నాడు. టీడీపీ మేనిఫెస్టో నేటికీ ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌లో https://www.ceotelangana.nic.in/GE, 2014/MANIFESTO% 202- 2014/TDP/andhra.pdf?st=S01 ఉంది. తొలగించారనే జగన్‌రెడ్డి మాట అబద్ధం. ఎన్నికల హామీల అమలుపై జగన్‌రెడ్డి ఆత్మస్తుతి, పరనిందకు పాల్పడుతున్నాడు. తెలుగుదేశం ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినదాని కన్నా అదనంగా చేసింది నిజం. అందుకే నేడు అన్నివర్గాల ప్రజలు చంద్రబాబుకి బ్రహ్మరథం పడుతున్నారు. జగన్‌రెడ్డి నమ్మకద్రోహం వల్ల రాష్ట్రం నేడు ఆందోళనాంధ్రప్రదేశ్‌గా మారింది.

1. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాల్ని జగనరెడ్డి రద్దు చేశారు. పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. రాజధానిని విధ్వంసం చేశారు. పోలవరాన్ని రివర్స్ చేయడం ద్వారా నదుల అనుసంధానానికి గండికొట్టి రాష్ట్రాన్ని కరవు రక్కసికి బలిపెట్టారు.
2. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారిమళ్ళించి సామాజిక న్యాయం గొంతు కోశారు.
3. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు.
4. అంగన్వాడీలకు తెలంగాణకన్నా రూ.1000 అదనంగా పెంచుతామన్న హామీపై మడమ తిప్పాడు.
5. మద్య నిషేధం చేసి ఓటగుతానన్న హామీకి విరుద్ధంగా మద్యం ఆదాయం 15 ఏళ్లు బ్యాంకులకు తాకట్టు పెట్టాడు.
6. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా రూ.64 వేల కోట్లు విద్యుత్ భారాలు మోపాడు.
7. సీపీయస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్య నిషేదం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు నివారణ లాంటి అనేక హామీలపై మాటతప్పి మడమ తిప్పారు. అయినా 99.5% హామీలు అమలు చేశానని అబద్ధాలు చెబుతున్నారు.
8. చంద్రబాబు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదల్ని సొంత కాళ్లపై నిలబెట్టింది. జగన్‌రెడ్డి సంక్షేమ పథకాలు పేదల్ని నిరుపేదలుగా చేసి వారిని ఓటు యంత్రాలుగా మార్చి తనపై ఆధారపడే బిచ్చగాళ్లుగా చేశాడు. టీడీపీ ప్రభుత్వం రూ.3 లక్షలు సబ్సిడీ ఇచ్చి ఒక ఎస్సీ డ్రైవర్కు ఇన్నోవా కారు ఇచ్చి అతన్ని తన కాళ్లపై నిలబెట్టింది.
9. అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో రూ.70 వేలు కొట్టేస్తున్నాడు. రూ.2 లక్షల కోట్ల విలువ కలిగిన నాసిరకం మద్యం అమ్మి పేదల సంపాదనను కొట్టేశాడు... నాసిరకం మద్యం తాగి 30 లక్షల మంది రోగాల బారినపడ్డారు. అందులో 30 వేలమంది ప్రాణాలు పోయాయి.
10. ఇసుక ధరలు 4 రెట్లు పెంచి 125 వృత్తులు, వ్యాపారాలు దెబ్బతీశారు. ధరలు, ఛార్జీలు, పన్నులు, అప్పులు పెంచి ఒక్కో కుటుంబంపై రూ.8,25,549 అదనపు భారం మోపారు. అంటే పేదల్ని నిరుపేదలుగా చేస్తున్నాడు జగన్‌రెడ్డి. ఈ నమ్మకద్రోహాన్ని కప్పిపెట్టుకొనేందుకు 99.5% హామీలు అమలుచేశానని అబద్ధాలు చెబుతున్నాడు.
11. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం పెద్ద ఎత్తున చేసిన చంద్రబాబునాయుడు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ అక్రమ కేసులు పెట్టాడు. తన రూ.4 లక్షల కోట్ల దోపిడీని కప్పిపెట్టుకోవడానికి కుల, మత, ప్రాంతీయ చిచ్చు పెట్టే దుస్థితికి దిగజారాడు జగన్ రెడ్డి.

# వెల్లంపల్లి దౌర్జన్యాలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

- నాపై దాడి జరుగుతుందని పోలీసులకు చెప్పినా ఏకపక్షంగా వ్యవహరించారు
- అధికార పార్టీ నాయకులకు పోలీసు శాఖ కొమ్ముకాస్తుంది
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్



విజయవాడ (చైతన్యరథం): ఆదివారం విజయవాడ అర్బన్ ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మాజీ మంత్రి వెల్లంపల్లి అనుచరులు వెల్లంపల్లి ఆజ్ఞతోనే బాహాబాహీకి దిగారని, నాపై దాడి జరుగుతున్నా పోలీసులు మాత్రం చోద్యం చూస్తూ నాపైనే కేసు నమోదు చేసి హింసించారని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్ ఆవేదన చెందారు. దూండి రాకేష్‌పై దాడి చేసిన వెల్లంపల్లి శ్రీనివాస్ వర్గంపై అలాగే ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ దూండి రాకేష్ సోమవారం విజయవాడలోని 36వ డివిజన్‌లో నిరసన దీక్ష చేపట్టారు. తొలుత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షకు విజయవాడ టీడీపీ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్సీ అశోక్ బాబు, టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా దూండి రాకేష్ మాట్లాడుతూ... కావాలనే నాపై వెల్లంపల్లి వర్గీయులు దాడి చేశారని, వెల్లంపల్లి ఆదేశాలతోనే పోలీసులను నన్ను భయభ్రాంతులకు గురిచేయాలని నాపై మ్యాన్ హ్యాండ్లింగ్ చేశారు. కార్యక్రమానికి అంతరాయం దండులు సృష్టించినవారిని వదిలేసి దాడికి తెరలేపిన గూండాలను వదిలేసి ఉద్దేశపూర్వకంగానే నాపై పోలీసులు కేసు పెట్టి చిత్రహింసలకు గురి చేశారని విమర్శించారు. రాష్ట్రంలో చాలా చోట్ల పోలీసులు అధికార పార్టీకి తొత్తుల్లా వ్యవహరిస్తున్నారు. ఎన్నడూలేని విధంగా ఈ ఐదేళ్ళలో ఆర్యవైశ్యులపై దాడులు జరిగాయి. ఆర్యవైశ్యులను అణగదొక్కాలని వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. నాపై దాడికి పాల్పడిన వారిని పట్టుకొని వారిపై క్రిమినల్ కేసు పెట్టి తెర వెనుకున్న కుట్రదారులను బయటకు తీయాలని దూండి రాకేష్ డిమాండ్ చేశారు.

### రౌడీ మూకల్లా పోలీసుల ప్రవర్తనా: కేశినేని చిన్ని

దూండి రాకేష్‌పై వెల్లంపల్లి వర్గీయులు, పోలీసుల దాడిని విజయవాడ టీడీపీ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) ఖండించారు. ఆర్యవైశ్యులకు సంబంధంలేని వ్యక్తులు సంబంధం లేని కార్యక్రమానికి వచ్చి కావాలనే మా నాయకుడిపై దాడి చేశారు. పోలీసులు కూడా చోద్యం చూస్తూ తిరిగి మా నాయకుడిపైనే కేసు పెట్టారు. ఎవర్ని ఉపేక్షించేది లేదు. న్యాయం కోసం ఎంతదూరమైనా, ఏమైనా చేస్తాం. వెంటనే మా ఆర్యవైశ్య నాయకుడు దూండి రాకేష్‌పై జరిగిన దాడికి పోలీసులు వివరణ ఇవ్వాలి. రౌడీ మూకల్లా ప్రవర్తించిన కొంతమంది పోలీసులపై సస్పెండ్ చేయాలి" అని చిన్ని డిమాండ్ చేశారు.

తెలుగుదేశం వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్‌పై జరిగిన దాడిపై వివరణ ఇవ్వాలని, లేదంటే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున్న తప్పు చేసిన అధికారులపై తప్పకుండా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్సీ అశోక్ బాబు హెచ్చరించారు.

అనంతరం నిరసన దీక్ష చేస్తున్న దూండి రాకేష్‌కు విజయవాడ సెంట్రల్ టీడీపీ అభ్యర్థి బోండా ఉమా మహేశ్వరరావు సంఘీభావం తెలిపారు. దాడికి పాల్పడినవారిని వదిలేసి బాధ్యుడిని హింసించడం పోలీసులకు అలవాటుగా మారిందని బోండా ఉమా మండిపడ్డారు. తప్పు చేసిన ఏ పోలీసు అధికారిని వదిలేది లేదని, అందర్నీ గుర్తుపెట్టుకున్నామని, ప్రతీ ఒక్కరికి బదులు చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని బోండా ఉమా హెచ్చరించారు. అనంతరం దూండి రాకేష్‌కు నిమ్మరసం తాగించి దీక్షను విరమించారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం


### వాలం'టీరు!!

[illegible]

## మాటకు మాట



**ఎన్నికల ముందు చెప్పిన అన్ని హామీలు సీఎం జగన్ పూర్తి చేశారు: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



[illegible]

# ఆంధ్రుడా మేలుకో..

# ఆంధ్రను కాపాడుకో!

[illegible]

ఆంధ్రుడా మేలుకో, ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకో. [illegible]

-నీరుకొండ ప్రసాద్

[illegible]

చైతన్యరథం

# నీచమైన రాజకీయాలు చేయడం వైసీపీకి అలవాటు: వేమిరెడ్డి దంపతులు



నెల్లూరు చైతన్యరథం: వైసిపి ఒక వికృత పార్టీ అని, ఆ పార్టీకి ఆ పార్టీ ముఖ్య నాయకులకు ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని నెల్లూరు పార్లమెంటు ఎన్డీయే ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నార్త్ రాజుపాలెంలో పలువురు ముఖ్య నాయకులు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా వారికి వేమిరెడ్డి దంపతులు వాటి కండువాలు వేసి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ నాయకులు విజయ సాయిరెడ్డి, ప్రసన్నకుమార్ రాజేంద్ర తదితరులు తమపై దుష్ప్రచారం చేస్తూ ఒక తప్పుడు ఆడియోను రిలీజ్ చేశారని దాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించినప్పటి నుంచి ఇలాంటి ఫేక్ ప్రచారాలు అనేకం చేశారని వివరించారు. వైసీపీ పార్టీ బతుకే ఫేక్ ప్రచారాలపై ఆధారపడి ఉందని, ఈ ఫేక్ పార్టీని ఇంటికి సాగానంపే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు.

- వాళ్లు ఓడిపోతున్నారని భయంతోనే మాపై దుష్ప్రచారం
- ఫేక్ ప్రచారాలను నమ్ముకున్న వైసిపి, నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ కాలం గడిపేస్తోంది.
- వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డికి, ప్రసన్నకు ఇద్దరికీ ప్రజలు తగిన బుద్ధి చెబుతారు

ఢిల్లీ నుంచి ఎంపీ అభ్యర్థిగా ఇక్కడికి వచ్చిన విజయసాయిరెడ్డి జిల్లాకు ఏం చేశారో చెప్పి ఓట్లు అభ్యర్థించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలు చేస్తూ ఎన్నికలకు వెళ్ళడం సిగ్గుచేటని ఘాటుగా స్పందించారు. ఒక మహిళ అభ్యర్థి కి ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే అది ఓర్చుకోలేక, ఓటమిని అంగీకరించలేక ఇలా దిగజారుడు రాజకీయాలు చేయడం ఎంత మాత్రం తగదని చెప్పారు.

మహిళలు యువకులు ఇలాంటి ఉన్మాద పార్టీకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలి అన్నారు. విజయసాయిరెడ్డి ప్రసన్న విచక్షణ మరచి మాట్లాడుతున్నారని ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే తెలియడం లేదని విమర్శించారు. తాము ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలకు వచ్చామని, నీతి నిజాయితీగా బతుకుతున్నామన్నారు.

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై పోటీకి సరైన నాయకుడే లేక వైజాగ్ నుంచి ఇంపోర్ట్ చేసుకున్న విజయసాయిరెడ్డి.. ఈరోజు పిచ్చిపిచ్చి ప్రెస్ మీట్‌లు పెట్టి విమర్శిస్తున్నారన్నారు. ఏ జిల్లాకు వైసిపి ఏం చేసిందో ప్రజలకు వివరించి ఓటు అడగాలని సవాల్ విసిరారు.

అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మేము పార్టీ మారినప్పటి నుంచి వైసీపీ నాయకులు చీపు పాలిటిక్స్ ఆడుతున్నారన్నారు.

నిన్నటికి నిన్న మేము పార్టీ మారుతున్నట్టు ఒక దుష్ప్రచారం చేశారని ఈరోజు ఒక ఫేక్ ఆడియో విడుదల చేసి వికృతానందం పొందుతున్నారన్నారు. ఓడిపోతారన్న భయంతోనే ఏవేవో ప్రచారం చేస్తున్నారన్నారు. విజయ సాయి రెడ్డి వయసుకు ఇలాంటి చీప్ పాలిటిక్స్ ప్లే చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఎన్నికలు ఎన్నికలు లాగే చేయాలని ఇంత దిగజారుడు తన అవసరం లేదన్నారు.

హుందా రాజకీయాలు చేస్తేనే ప్రజలు హర్షిస్తారని, మీకు త్వరలోనే ప్రజలు సరైన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో భారీగా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం గెలుపుతోనే అరాచక పాలనకు అంతం: వేమిరెడ్డి

**స్టోన్‌హౌస్‌పేటలో నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం - పాల్గొన్న నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ**

ప్రజలు ప్రశాంతంగా బతకాలన్నా, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్నా ఈ ఎన్నికల్లో కచ్చితంగా ఎన్డీఏ కూటమి గెలవాలని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనను అంతం చేయాలంటే తప్పకుండా చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెల్లూరు నగరంలోని స్టోన్‌హౌస్ పేటలో నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో నెల్లూరు సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణతో కలిసి ఆయన పాల్గొన్నారు.



## కావ్య సమక్షంలో టీడీపీలోకి చేరికలు



కావలి చైతన్యరథం : కావలి పట్టణం 15వ వార్డు బుడంగుంట కాలనీ నుండి పెద్ద ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం కావలి టీడీపీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దార్ల శివకుమార్, వెంకటేష్, అంకయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 80 మంది టీడీపీ లో చేరారు.కావలి టిడిపి- బిజెపి - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## నియోజకవర్గఅభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**



ఆళ్లగడ్డ చైతన్యరథం: రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం జరగాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని ప్రజలందరూ టిడిపి పార్టీకి ఓటెయ్యండి ప్రజల సమస్యలన్నీ తీరేది తీర్చేది టిడిపి తోనే సాధ్యమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం శిరివెళ్ల మండల కేంద్రం లోని తెలుగుపేటలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీపార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అఖిలప్రియ కోరారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : కోనేటి ఆదిమూలం



తిరుపతి చైతన్యరథం: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని కూటమి ఉమ్మడి టీడీపీ అభ్యర్థి కోనేటి ఆదిమూలం అన్నారు. సోమవారం నారాయణవనం హరి ఫంక్షన్ హాల్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే కూటమి ఉమ్మడి టిడిపి అభ్యర్థి కోనేటి ఆది మూలం ఆధ్వర్యంలో సత్యవేడు నియోజకవర్గ టీడీపీ-బిజెపి-జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ, ప్రైవేటు భూములు అన్యాక్రాంతం అయ్యిందని, ఇసుక, ఖనిజ, మద్యం దోపిడీలతో మంత్రులు ముఖ్యమంత్రి అనుచరులు దోచుకుంటున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ 4వేల రూపాయలు, మహిళలకు ఉచిత ప్రయాణం, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం వంటి సూపర్ సెక్స్ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టీడీపీ-బిజెపి-జనసేన పార్టీలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి కూటమి ఉమ్మడి అభ్యర్థులైన టిడిపి ఎమ్మెల్యే, బిజెపి ఎంపీలను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కూటమి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి, ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేసి రాష్ట్రంలోనే అభివృద్ధిలో సత్యవేడు నియోజకవర్గంను తీసుకువెళ్దామని అన్నారు.

## మామయ్యను గెలిపించుకుందాం: సోమిరెడ్డి శృతి రెడ్డి



సర్వేపలి చైతన్యరథం: వచ్చే ఎన్నికల్లో సర్వేపల్లి శాసనసభ్యులుగా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన మామయ్య సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి సోమిరెడ్డి శృతి రెడ్డి కోరారు. మండలంలోని తిరుమలమ్మపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో సోమిరెడ్డి శృతి రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలను ఆప్యాయంగా పలకరించారు. సోమిరెడ్డికి ఓట్లు వేసి గెలిపించడం ద్వారా గ్రామానికి జరిగే లాభాలను ప్రజలకు వివరించారు. సోమిరెడ్డి శృతి రెడ్డి మాట్లాడుతూ... తిరుమలమ్మ పాలెం గ్రామానికి ఎప్పటినుంచో చిరకాల కలగా ఉన్న హై లెవెల్ వంతెన నిర్మాణం, స్మశాన వాటిక అభివృద్ధికి తన సహకారం, కృషి ఉంటుందని తాను ఇచ్చిన రెండు హామీల మాటలకు పరిమితం కాకుండా మామయ్య చేత పూర్తి చేయించే బాధ్యత తనదన్నారు. వైసిపి ప్రభుత్వం హై లెవెల్ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయకుండా పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. సోమిరెడ్డి హయాంలోనే తిరుమలమ్మ పాలెం గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందన్నారు. మామయ్యకు ఓట్లు వేసి గెలిపించుకుని తిరుమలమ్మ పాలెం గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామనీ పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి: పులివర్తి నాని

**- ఏపీ ప్రజలకు టీడీపీ విజన్ - 2024**

**- టీడీపీ, జనసేన, బిజెపి సమన్వయ ఆత్మీయ సమావేశం**

చంద్రగిరి చైతన్యరథం: రాష్ట్ర ప్రయోజనాల కోసమే మూడు పార్టీలు ఓటమిగా ఏర్పడి జగన్ ను ఎదుర్కొంటున్నామని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విమర్శించారు. సోమవారం చంద్రగిరిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి సమన్వయ కమిటీ ఆత్మీయ సమావేశం పులివర్తి నాని ఆధ్వర్యంలో జరిగింది. చిన్నగొట్టిగల్లు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంగావాండ్ల పల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ క్రిష్ణరెడ్డి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ మన నియోజకవర్గాన్ని దోపిడీ దారులు పాలిస్తున్నారు. 10 ఏళ్ల పాలనలో చంద్రగిరి 20 ఏళ్లు వెనక్కి పోయింది. కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. యువ తరాలకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. ఆదాయం రావడం లేదు, ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే



ఎన్డీయేతో పొత్తు అని పులివర్తి నాని అన్నారు. జనసేన, బిజెపి నాయకులు విలువైన సందేశాలను అందించారు. ఈ కూటమి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పులివర్తి నాని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చెందింది కేవలం ఒక్క ఎమ్మెల్యే కుటుంబ మాత్రమేనని స్పష్టం చేశారు. సహజ సంపదను దోచి, మఠం భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసి రూ.5వేల కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. సీనియర్లను గౌరవిస్తూ కొత్త వారిని ప్రోత్సహిస్తూ సమన్వయంతో ముందుకు సాగుతామని పిలుపునిచ్చారు.

**ఏపీ ప్రజలకు టీడీపీ విజన్ - 2024**

చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీకి సంపద సృష్టించడం తెలుసు అని పులివర్తి నాని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిస్తాము. యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాము. స్కూల్ కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ. 4 వేల పింఛను, ఉచిత ఇసుక పాలసీ టీడీపీ ప్రభుత్వం అందజేస్తుందని పులివర్తి నాని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం, అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లో గంజాయి, జె బ్రాండ్ మద్యాన్ని నిషేధానికి టీడీపీ కట్టుబడి ఉందని పులివర్తి నాని స్పష్టం చేశారు.

# ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపు రాష్ట్రానికి మలుపు

- టీడీపీ నేత ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు
- మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుకు అభయాంజనేయ స్వామి శేష వస్త్రం అందజేత



**నర్సీపట్నం (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికి టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీల విజయం సరికొత్త దారి చూపిస్తుందని టీడీపీ సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. నర్సీపట్నం తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును సోమవారం ఉదయం ఆయన కార్యాలయంలో కలిసిన ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు తదితరులు కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లోని ప్రఖ్యాత అభయాంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీసుకువచ్చిన స్వామి వారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని అయ్యన్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... నర్సీపట్నం నియోజక వర్గం నుంచి గత 42 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో ఉంటూ శాసనసభ్యునిగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా విశేష సేవలు అందించటమే కాకుండా నర్సీపట్నం నియోజకవర్గం అభివృద్ధికి,ఉమ్మడి విశాఖ జిల్లా అభివృద్ధికి బాటలు వేశారని 2019 నుంచి 2024 వరకు ఈ వైసీపీ విధ్వంసకర పాలనపై అలుపెరగని పోరాటం చేసి టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎనలేని మనోధైర్యాన్ని కల్పించారని అన్నారు. 2019 నుంచి 2024 వరకు నర్సీపట్నం నియోజకవర్గంలో కుంటుపడిన అభివృద్ధి తిరిగి కొనసాగించాలంటే రాబోయే శాసనసభ ఎన్నికల్లో తిరిగి చింతకాయల అయ్యన్నపాత్రుడును శాసనసభ్యునిగా గెలిపించుకోవాల్సిన చారిత్రాత్మక అవసరం నియోజకవర్గం ప్రజలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, కొనాం రిజర్వాయర్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ గంది ముసలి నాయుడు, మాడుగుల నియోజక వర్గ టీడీపీ నాయకులు పి.దాలి నాయుడు, జి.బాల కృష్ణ, తెలుగు యువత నాయకులు వెనిగళ్ళ జ్ఞాన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టించడం చంద్రబాబుకు మాత్రమే తెలుసు!

- టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి



**విశాఖ (చైతన్యరథం):** చంద్రబాబుకు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం ఉంది. సంపద సృష్టించడం చంద్రబాబు కు తెలుసునని టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం అంటే బటన్ నొక్కి డబ్బులు వేయడం కాదని, చంద్రబాబు పై నమ్మకంతో అమరావతి రైతులు రాజధాని కోసం 33 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని చంద్ర బాబు ఆలోచనతో ఉన్నారని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ పేరుతో యువత ను మోసం చేశారన్నారు. జగన్ యువత రోడ్లు ఎక్కితే దగా డీఎస్సీని ఇచ్చారు. సూపర్ 6 పేరుతో చంద్రబాబు మంచి పథకాలు తీసుకువచ్చారన్నారు. దిశ పోలీస్ స్టేషన్లు ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తానని చెప్పిన జగన్ ఒక్క మహిళకు రక్షణ కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బ తిన్నదన్నారు. అమరావతి రాజధానిని సర్వనాశనం చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఇసుక మాఫియా విచ్చలవిడిగా సాగింది. వైసీపీ నాయకులు ఇసుకలో విపరీతంగా దోపిడికి పాల్పడ్డారు. మద్యంలో జగన్ దోపిడీ చేస్తున్నారు. జగన్‌రెడ్డి వాలంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చి అనేక వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. విశాఖను గంజాయికి, డ్రగ్స్ కు రాజధానిని చేశారన్నారు. వైసీపీ పాలనలో వైద్య రంగం నిర్వీర్యం అయిపోయింది.

జగన్ మాయ మాటలు నమ్మకుండా రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవసరం ఎంతైనా ఉంది. రానున్న ఎన్నికల్లో యువత ముందుకు వచ్చి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న 20 వైసీపీ కుటుంబాలు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట (చైతన్యరథం):** పట్టణంలో స్థానిక 25 వార్డు నుంచి యాదవ సామాజికవర్గానికి చెందిన 20 కుటుంబాలు నరసరావుపేట టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవిందబాబు తనయుడు చదలవాడ ఆదిత్య సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రస్తుత ప్రభుత్వ పాలన ఎలా ఉందో అందరికీ తెలుసునని, ఈ పరిస్థితులు గాడినపడాలి అంటే అది కేవలం అరవింద బాబు లాంటి నేత వల్లే సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రానికి అప్పులు చేసే నాయకుడు కాదు... విజన్ ఉన్న నాయకుడు కావాలని.. అందుకే టీడీపీలో చేరమని చెప్పుకొచ్చారు. నరసరావుపేట నియోజకవర్గం రాక్షస పాలనతో అల్లాడిపోతోందని, ఇసుక, మైనింగ్ మాఫియాల అక్రమ రాజ్యం నడుస్తోందని అన్నారు. నియోజకవర్గం బాగుపడాలి అంటే బాబు రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొంద్రగుంట కృష్ణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా స్థానిక సినిమా రోడ్డు నందు మస్జీద్ - ఏ - అక్సా మసీదు కమిటీ వారు నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో కాకినాడ సిటీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పాల్గొన్నారు.

## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించిందే టీడీపీ

- విజయవాడలో బొండా ఎన్నికల ప్రచారం

**విజయవాడ (చైతన్యరథం) :** బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించి, బీసీలకు అన్ని రకాలుగా ప్రోత్సహించిన పార్టీ టీడీపీ అని... విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన నియోజకవర్గ పరిధి లోని 1వ డివిజన్ రామవరప్పాడు రింగ్ రోడ్డు పరిధిలోని కీ హోటల్ వద్ద నుంచి ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని అంశాలు తెలియజేసే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ... ఆనాడు తెలుగుదేశం పార్టీ అన్న నందమూరి తారక రామారావు మొట్టమొదటిసారిగా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించారని అన్నారు. బీసీల అభ్యున్నత కోసం చట్టసభల్లో అవకాశం కల్పించారని అన్నారు. బీసీలకు కీలకమైన మంత్రి పదువులు సైతం కల్పించిన నేత ఎన్టీఆర్ అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిందని, బీసీ కార్పొరేషన్ అనేదే ఎత్తివేసి బీసీల రిజర్వేషన్లు తగ్గించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను ఎంత చిన్నచూపు చూస్తుందో అని అర్థం అవుతుందన్నారు. వైసీపీ పాలనలో బీసీలు సర్వనాశనమైయారని దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏపీ సీఐడీ బరితెగింపు

- అక్రమాలు వెలుగులోకి వస్తాయనే కీలక పత్రాలు దగ్ధం
- ఫేక్ ఆధారాలతో సృష్టించిన కీలక ప్రతాలను దగ్ధం చేయించిన సీఐడీ ఉన్నతాధికారి
- ప్రభుత్వం మారేముందు తెలంగాణలోనూ పలు కీలక పత్రాలు అదృశ్యం
- మన్నవ మోహనకృష్ణ



**గుంటూరు పశ్చిమ (చైతన్యరథం):** ఏపీ సిఐడి మరోసారి బరితెగింపు చర్యలకు పాల్పడింది. ఎంతో గోప్యంగా ఉంచాల్సిన సమాచారాన్ని, కీలక పత్రాలను మాయం చేసే పనిలో నిమగ్నం కావడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. తెలంగాణలో ఫోన్ టాపింగ్ వ్యవహారం మాదిరిగా ఏపీలోనూ సిఐడి అక్రమ కేసుల వ్యవహారం సాగిందన్నారు. ప్రభుత్వం మారేముందు తెలంగాణలోనూ పలు కీలక పత్రాలు అదృశ్యం కావడం, నేడు ఏపీలో అదే తరహాలో పత్రాలు దగ్ధం కావడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. హెరిటేజ్ సంస్థకు చెందిన పత్రాలను దగ్ధం చేయటం వెనుక ఉన్న అంతర్యం ఏంటి? అని మన్నవ ప్రశ్నించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని సిట్ అధికారులు భావించడంతోనే ఈ దుర్మార్గమైన చర్యకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... సీఐడీ ఐజీ కొల్లి రఘు రామిరెడ్డి వ్యక్తిగత సిబ్బందే నేరుగా పత్రాలు తెచ్చి తగలబెట్టిన వీడియోలు బయటకు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, హెరిటేజ్ సంస్థలపై అక్రమ కేసులు బనాయించిన సీఐడీ అధికారులు... స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకి వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాలంటూ అనేక మందిపై ఒత్తిడి చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. అక్రమ కేసుల్లో ఇరికించేందుకు అనేక తప్పుడు కేసులు, తప్పుడు పత్రాలు సృష్టించారని, అన్ని సర్వేలు ఎన్డీయే కూటమి గెలుస్తుందని పక్కాగా చెప్పడంతో అప్రమత్తమైన రఘురామిరెడ్డి... చేసిన తప్పుడు పనులు, ఫేక్ ఆధారాలు, కీలక పత్రాలను తన సిబ్బంది చేత తగలబెట్టించారని తెలిపారు. సిఐడి అధికారులు వారు చేసిన అక్రమాలు వెలుగులోకి రాకుండా చేయడం కోసం బరితెగించారని ధ్వజమెత్తారు. మరీ ముఖ్యంగా సీఐడీ, సిట్‌ల పేరు చెప్పుకుని ఇంతకాలం విపక్షాల్ని వేధించిన జగన్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ కార్యాలయాల్లోని ఆధారాలు మాయం చేసే పనిని చేపట్టిందన్నారు. సీఐడీ ఎన్ని ప్రయత్నాలు చేసినా... పత్రాలు తగలబెట్టినా చేసిన పాపాలు పోతాయా? అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం రాగానే వీటిపై విచారణ చేపట్టి... అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం మారిన వెంటనే తప్పుడు పనులు చేసిన వారంతా జైలుకి పోవడం ఖాయమనే విషయం సిఐడి అధికారుల్లో చర్చ జరుగుతోంది కాబట్టే అక్రమ కేసులకు సంబంధించిన పలు కీలక ప్రతాలు దగ్ధం చేశారని, ఈ విషయంపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని కోరారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం !

- టీడీపీ గుంటూరు జిల్లా యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ



**గుంటూరు (చైతన్యరథం):** జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలంతా ఈ ఐదు ఏళ్లలో అవస్థలు పడ్డారని టీడీపీ గుంటూరు జిల్లా యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలను పాల్పడిందని, ఈ విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో అన్ని రకాలుగా కష్టాల్లో ఉన్న రాష్ట్రం బాగుపడి యథాస్థితికి చేరుకోవాలంటే అది కేవలం చంద్రబాబునాయుడి పాలనతోనే సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత రోజురోజుకు పెరిగిపోతోందని, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమన్నారు. ఈ ఐదు ఏళ్లలో జగన్ ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయంపై రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచినట్టు చెప్పారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ మళ్లీ బాగుపడాలంటే అంతా కలిసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేడా రామకృష్ణ పిలుపునిచ్చారు.

# సంక్షేమం అనే పదం పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుంచి

- సంపద ఎలా సృష్టించాలన్నది.. చంద్రబాబుకు బాగా తెలుసు
- ఐదేళ్లలో ముస్లింలపై ఎన్ని దాడులు జరిగాయో ఒక్కసారి గుర్తించండి
- మాజీ మంత్రి పరిటాల సునీత ప్రజలకు విజ్ఞప్తి

**రాప్తాడు (చైతన్యరథం):** సంక్షేమం అన్న పదం పుట్టిందే తెలుగుదేశం పార్టీ నుంచి అని.. ఆ రోజు ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి చంద్రబాబు వరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం పై చంద్రబాబుకు పూర్తిగా అవగాహన ఉందని.. ఆయనకు సంపద ఎలా సృష్టించాలో.. దానిని ప్రజలకు ఎలా ఖర్చు పెట్టాలో కూడా తెలుసన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదాయవనరులను దృష్టిలో ఉంచుకునే మేము హామీలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి ప్రతి ఒక్కదానికి టీడీపీ కట్టుబడి ఉంటుందన్నారు. వైసీపీ ప్రభుత్వం లాగా చెప్పింది ఒకటి.. చేసేది ఇంకొకటి ఉండదన్నారు. పింఛన్ల విషయంలో వైఎస్సార్సీపీ శవ రాజకీయాలు చేసిందని.. కానీ వాస్తవం ఏంటన్నది వృద్ధులు వికలాంగులు గుర్తించారన్నారు. అమరావతి విషయంలో 29వేల మంది రైతులు భూములు ఇచ్చారని.. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి అమరావతిని నాశనం చేశాడని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఉద్యోగాల్లో, కాలేజీల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేసిందన్నారు. బీజేపీతో పొత్తు నేపథ్యంలో తమ పార్టీపై వైసీపీ నాయకులు విషం చిమ్ముతున్నారని.. కానీ వాస్తవం ఏంటన్నది చాలా మందికి తెలియదన్నారు. ఏప్రిల్ 4వ తేదీన నమాజ్ చేసి తిరిగి వస్తున్న ముస్లిం మహిళపై వైఎస్సార్సీపీ నేత శ్రీనివాసరెడ్డి దాడికి పాల్పడ్డాడని.. అతను బహిరంగంగా ఆమె బుర్కాను తీసివేసి ఆమె ముఖాన్ని చూసి అవమానించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీలపై వైఎస్సార్సీపీ చేస్తున్న అరాచకాలవల్ల మిస్బా, అబ్దుల్ సలీమ్ కుటుంబాలు కూడా ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తు చేశారు. గురజాలలో మైనర్ ముస్లిం బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిపై సరైన చర్యలు లేవన్నారు. ముస్లింల కోసం గతంలో తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన



పథకాలన్నీ మళ్లీ ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. వైసీపీ నాయకుల మోసపూరిత హామీలు నమ్మవద్దని సునీత సూచించారు.

**రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి ఆగని వలసలు**

రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు ఆగడం లేదు. ప్రతి రోజు ఆ పార్టీ నుంచి ఎంతో మంది నాయకులు తెలుగుదేశం పార్టీలో వచ్చి చేరుతున్నారు. తాజాగా రామగిరి మండలం గరిమేకలపల్లి గ్రామం నుంచి 15కుటుంబాలు, కుంటిమద్ది నుంచి మూడు కుటుంబాల వారు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. సునీత వారికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇన్ని రోజులు ఆపార్టీలో ఉండలేక ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడే మాకు స్వేచ్ఛ వచ్చినట్లైందని నాయకులన్నారు. వైసీపీ నుంచి రావాలనుకుంటున్న నాయకులు ధైర్యంగా తమ పార్టీలోకి రావచ్చని..మీరు ఎవరికీ భయపడాల్సిన పని లేదన్నారు. మేము ఎప్పటికీ మీకు అండగా ఉంటామన్న సంగతి మర్చిపోవదని పరిటాల సునీత అన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆమె నాయకులకు సూచించారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఉన్నాయి... గరికమేకల పల్లి గ్రామం నుంచి విశ్వనాథ్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, వీరేష్ రెడ్డి, ఓబయ్య, గోపాల్, శంకర్, యువరాజు, నాగరాజు, బుడ్డన్నగారి ఓబన్న, సురేష్, నాగరాజు యాదవ్, అంజి, శ్రీరామ్ యాదవ్ తదితరులు ఉన్నారు. కుంటిమద్ది నుంచి కరిదే అంజనేయులు, ఉప్పర చెన్నప్ప, మస్తాన్ బాబు ఉన్నారు.

# ధర్మవరం సందుల్లోనే వైసీపీకి బుద్ధి చెబుదాం

- సత్య కుమార్ కు సందులు తెలియకపోవచ్చు.. సమస్యలు తెలుసు
- ఢిల్లీలో ఉండాల్సిన వ్యక్తి మన కోసం ధర్మవరం వచ్చారు
- ఆయనను గెలిపించాల్సిన బాధ్యత మనదే
- ముదిగుబ్బ మండల నాయకులు, కార్యకర్తలతో శ్రీరామ్



**ధర్మవరం (చైతన్యరథం):** సత్య కుమార్‌కి ధర్మవరం నియోజకవర్గంలో సందులు తెలియదని.. ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎద్దేవా చేస్తున్నారని ఆయనకు అదే ధర్మవరం సందుల్లోనే సమాధానం చెబుదామని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ముదిగుబ్బ మండల నాయకులతో ఆత్మీయ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి సత్య కుమార్ తో పాటు మాజీ ఎమ్మెల్యే పార్థసారథి ఇతర ముఖ్య టీడీపీ, బీజేపీ, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ సత్యకుమార్ స్థాయికి అయన ఎక్కడో ఢిల్లీలో ఉండాల్సిందని... కానీ అయన మన కోసం ధర్మవరం వచ్చారని అన్నారు. అలాంటి వ్యక్తిని గెలిపిస్తే ధర్మవరం పేరు ఢిల్లీలో వినిపిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి సత్యకుమార్ పేరు ప్రకటించినప్పటి నుంచి నిద్ర పట్టడం లేదని.. అందుకే ఆయన గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్య కుమార్ కు ధర్మవరం నియోజకవర్గంలో సందుల గురించి తెలియకపోవచ్చు కానీ.. ప్రజా సమస్యలు తెలుసునని శ్రీరామ్ అన్నారు. అయనకు అ సమస్యలను ఎలా పరిష్కరించాలో కూడా తెలుసునని స్పష్టం చేశారు. కబ్జాలు చేసేందుకు నీలాగా సందుల వెంబడి తిరగరని.. ఆయన ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్తారని అన్నారు. బిజెపితో పొత్తు అంటే కొంతమంది అభద్రతా భావానికి గురవుతున్నారని.. కానీ అలాంటి అపనమ్మకాలు పెట్టుకోవద్దని శ్రీరామ్ అన్నారు. గతంలో కదిరి ఎమ్మెల్యేగా పనిచేసిన పార్థసారథి ముస్లిం మైనార్టీలకు ఎంత అండగా నిలిచారో.. మనకు తెలుసునన్నారు. ఇప్పుడు ఆయన కంటే ఎక్కువగా సత్య కుమార్ మనకు అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. నాయకులందరూ రేపటి నుంచే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి కూటమి అభ్యర్థిగా ఉన్న సత్యకుమార్ గెలుపుకు కృషి చేయాలన్నారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని పరిటాల శ్రీరామ్ ఆకాంక్షించారు.

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ : సునీల్‌కుమార్

- డాక్టర్ సునీల్ కుమార్‌ని సన్మానించిన బెంగళూరు నుండి తరలివచ్చిన అగలి దొక్కలపల్లి యువత

**మడకశిర (చైతన్యరథం):** నియోజకవర్గంలో వలసలు ఆగిపోవాలంటే సెజ్ భూముల్లో పరిశ్రమలు స్థాపిస్తామని.. వ్యవసాయంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ హామీ ఇచ్చారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్‌ను దొక్కలపల్లి యువత సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి హంద్రీనీవా జలాలు తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడుకే దక్కింది. వైసీపీ ప్రభుత్వం మడకశిర నుండి అమరాపురం దాకా అన్ని చెరువులు నింపుతామని ఇప్పటిదాకా ఒక చెరువును కూడా నింపలేనటువంటి అసమర్థులుగా మిగిలిపోయారు. కావున ప్రధాన సమస్య అయినటువంటి హంద్రీ నీవాజలాలతో నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపాలన్నారు. ఈ ప్రాంతం నుండి యువత ఉపాధి కోసం బెంగళూరుకు వలసలు పోతున్నారు. వలసలు ఆగిపోవాలంటే సెజ్ భూముల్లో పరిశ్రమలు స్థాపిస్తే తల్లిదండ్రులతో కలిసి మెలిసి ఇదే మడకశిర నియోజకవర్గంలో వ్యవసాయంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకా శాలు ఉంటాయని చెప్పుకొన్నారు. ఈ సమస్యల పట్ల ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్



కుమార్ స్పందిస్తూ మనందరం కలసి మెలసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుంటే ఖచ్చితంగా మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి అన్ని సహాయ సహకారాలు అందుతాయని యువతకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నుండి టీడీపీ పార్టీలోకి చేరిన దొక్కలపల్లి నవీన్ కుమార్ కి శాలువాతో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ ఆహ్వానించారు.

## అక్క చెల్లెలమ్మలంటూనే జగన్ మోసాలు



- ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొడుతున్నా: నందమూరి బాలకృష్ణ

**హిందూపురం (చైతన్యరథం):** అక్క చెల్లలమ్మలంటూనే జగన్ మోసాలు పాల్పడుతున్నారని, వైసీపీ పాలనలో వ్యవస్థలన్ని సర్వనాశనం చేశారని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించబోతున్నానని విశ్వాసం వ్యక్తం చేశారు. మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల మహా సంగ్రామంలో రాష్ట్రంలో కూటమి పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో కూటమి పార్టీల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ... టీడీపీ పాలనలో రాయలసీమ ఎంతో ప్రశాంతంగా ఉండేదని వైసీపీ పాలనలో రక్తం పారిందని బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో ఉండే వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందన్నారు. మద్యపా నాన్ని నిషేధిస్తామని చెప్పి కొత్త కొత్త బ్రాండ్లు తీసుకువచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ నా అక్కలు, నా చెల్లెలు అంటూ చెబుతున్న వారికే వెన్ను పోటు పొడిచారని ఆక్షేపించారు. రాష్ట్రాన్ని మరో 10 ఏళ్లు వెనక్కి తీసుకుపోయారని మండిపడ్డారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో నడవాలంటే కూటమి ప్రభుత్వం కచ్చితంగా అధికారంలోకి రావా లని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియో గించుకోవాలని సూచించారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్నా, అభివృద్ధి చెందాలన్నా తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. రాష్ట్రానికి సుస్థిరమైన పాలన అందించే సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో హిందూపురం పార్లమెం ట్ అభ్యర్థి బీకే. పార్థసారథి, జనసేన జిల్లా కన్వీనర్ వరుణ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో మాదక ద్రవ్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఏపీ



- నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి డా బివి జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్నపూర్ణ అని పేరు ఉండేదని కానీ వైసీపీ పార్టీ తుగ్లక్ ముఖ్యమంత్రి హయాంలో ఆంధ్రప్రదేశ్ అంటే గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి డా బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని 12వ వార్డు, 9 వ వార్డులకు చెందిన వైసీపీ, జనసేన పార్టీలకు చెందిన సుమారు 100 మంది యువకులు 12వ వార్డు టీడీపీ అధ్యక్షులు అల్తాఫ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. బి వి జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్నపూర్ణ అని పేరు ఉండేదని కానీ వైసీపీ పార్టీ తుగ్లక్ ముఖ్యమంత్రి హయాంలో ఆంధ్రప్రదేశ్ అంటే గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని పేర్కొన్నారు. ఇటీవల టీడీపీ - జనసేన ఉమ్మడి పార్టీలు ప్రకటించిన సూపర్ 6 పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వీరికి టీడీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు బివి జయనాగేశ్వరరెడ్డి తెలిపారు.



ప్రొద్దుటూరు 27వవార్డు ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా గెలిపించాలని ఆయన కోరారు.

## వరికుంటపాడులో టీడీపీ సమీక్షా సమావేశం



- జిల్లా పరిశీలకులుగా పాల్గొన్న చేజర్ల వెంకటేశ్వరరెడ్డి
- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

ఉదయగిరి (చైతన్యరథం): నియోజకవర్గం, వరికుంటపాడు తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చంద్ర మధుసూదన్ నేతృత్వంలో పంచాయితీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పార్టీ పరిశీలకులుగా విచ్చేసిన చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మండల స్థాయి నేతలతో స్థానిక పరిస్థితులు, రాజకీయ వ్యూహాలు, ప్రచార కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వరికుంటపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా శ్రమించండన్నారు. ఎన్నికల ప్రచారంను వేగవంతం చేయాలని, ప్రతీ ఇంటికి కరపత్రాలను అందించాలని, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికల పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించాలని కోరారు. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకునేందుకు నారా చంద్రబాబు నాయుడుని తిరిగి ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఈ సమావేశంలో కాకర్ల వెంకట్, టీఎన్ఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు అమ్మల్లా, ఐటీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ రసూల్, మండల స్థాయి టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# వైకాపా వారి కుట్రలను తిప్పికొట్టాలి

### - ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుంచి క్రింది స్థాయి వరకు కూడా ఉన్నదిలేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా వీడియోలు మార్ఫింగ్, అసత్యాలు, తప్పుడు ప్రచారాలు చేయడమే ఎజెండాగా ముందుకు సాగుతున్న పార్టీ వైకాపా పార్టీ అని, ఎన్నికల సమాయంలో వైకాపా నాయకులు అనేక కుట్రలు పన్నుతారని వాటిని కూటమి శ్రేణులు తిప్పికొట్టాలని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు.
సోమవారం ఉదయం అశోక్ నగర్లోని తెదేపా కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ తెదేపా, జనసేన, భాజాపా సమన్వయ కమిటీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గద్దె రామ్మోహన్, అమ్మిశెట్టి వాసు, పోతంశెట్టి నాగేశ్వరరావులు పాల్గొన్నారు. తొలుత ప్రతి డివిజన్లోని మూడు పార్టీల అధ్యక్షులను ఒకరికి ఒకరు పరిచయం చేసి, సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. వైకాపా వారికి ఓటమి భయం పట్టుకుందని, దాంతో కూటమి పార్టీల మధ్య చిచ్చు పెట్టేందుకు కయుక్తులు పన్నుతున్నారని, ఈ సమావేశం ద్వారా వారి కుయుక్తులను విచ్ఛిన్నం చేసేందుకు అగ్రనాయకుల సూచనల ద్వారా రాష్ట్రం మొత్తం మీద వైకాపా వారికి తెలియజేయడం జరుతుతుందన్నారు. పెన్షన్ల విషయంలో అధికార పార్టీ వైఫల్యాన్ని ప్రతిపక్షాలకు ఆపాధించేందుకు పెన్షన్లను పంపిణీ చేయడం లేటు చేసి చివరకి అభాసుపాలయ్యారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక తొలగించిన పెన్షన్లను మళ్ళీ పునరుద్దరిస్తామని, ఒకే ఇంట్లో ఇద్దరు పెన్షన్లకు అర్హులైతే జగన్ వాటిలో ఒకరికి రద్దు చేశారని, ఒంటరి మహిళల పెన్షన్లకు నిబంధనలు పెట్టి కొన్ని రద్దు చేశారని, చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే మళ్ళీ గతంలో ఇచ్చిన విధంగా ఒకే ఇంట్లో ఎంతమంది అర్హులుంటే అంతమందికి పెన్షన్లు ఇస్తామన్నారు. టిడ్కో గృహాలు ఇవ్వకుండా బ్యాంకుల్లో లబ్ధిదారుల పేరుతో లోన్లు తీసుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఏప్రిల్ నెల నుంచి రూ.4 వేలు పెన్షన్ ఇచ్చేలా కూటమి పార్టీలు నిర్ణయ తీసుకోవడం జరిగిందని, జూన్ నెలలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మొత్తంగా రూ.7 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో జగన్ కోసం పనిచేసిన ఐ.ఏ.ఎస్ అధికారులు సైతం నేడు ఒక సంఘంగా ఏర్పడి జగన్తో రాష్ట్రానికి తీవ్రనష్టం జరుగుతుందని చెబుతున్నారని ఈ మార్పే జగన్ ఓటమికి ఉదాహరణ అన్నారు.

జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ.. తూర్పు నియోజకవర్గంలో వైకాపా వారు ఎటువంటి కుట్రలు పన్నినా గద్దె రామమోహన్ గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. పవన్ కళ్యాణ్ ఎంతో బాధ్యతగా కూటమి ఏర్పాటుకు కృషి చేశారని, రాష్ట్ర స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు మూడుపార్టీల శ్రేణులు జగన్ను ఓడించి ఇంటికి పంపడమే ధ్యేయంగా పనిచేయాలని వైకాపా వారి కుట్రలకు ఎక్కడా తలొగ్గకూడదన్నారు.

బి.జె.పి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అనేక నిధులు కేటాయించిందని వాటిని జగన్ సొంతానికి వాడేసుకున్నారన్నారు. ప్రధానమంత్రి అవాసయోజన క్రింద రాష్ట్రానికి 24 లక్షల గృహాలు కట్టేందుకు నిధులు ఇస్తే జగన్ అందులో 3.5లక్షల గృహాలకే పరిమితమయ్యారని, పేదలకు కేంద్రం ఎంతో చేయాలని చూసినా జగన్ అసమర్థత పాలనతో నిధులు దుర్వినియోగం చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు డివిజన్ పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం, జనసేన, బి.జె.పి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీగా గెలిపించండి... చీరాలను అభివృద్ధి పథంలో నడిపిస్తా

### - బాపట్ల కూటమి ఎంపి అభ్యర్థి కృష్ణ ప్రసాద్



చీరాల (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చీరాల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళటంతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశంలు వచ్చేలా ఐటి హబ్, ఫిషరింగ్ హార్బర్ వంటి ఏర్పాటుకు పెట్టుబడుదారులు వస్తారని అందుకు సంబంధించిన పూర్తి ఏర్పాటు చేస్తామని బాపట్ల కూటమి ఎంపి అభ్యర్థి కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. సోమవారం పట్టణంలోనే స్థానిక సప్తగిరి లాడ్జిలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.ఎం కొండయ్య అధ్వర్యంలో అయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చీరాల ప్రాంతంలో అత్యధికంగా ఉన్న చేనేతల వర్గాల అభివృద్ధికి చేనేత టెక్స్‌టైల్స్ పార్క్‌ను నిర్మించి ఎక్స్‌పోర్ట్స్ రీసెర్చ్, ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. హైదరాబాద్ లో చంద్రబాబు ఐటీ రంగాన్ని ఏర్పాటు చేసి ఐదు లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగం అవకాశాలను కల్పించగా, పరోక్షంగా మరో 25 లక్షల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. బాపట్ల పార్లమెంటరీ కేంద్రంగా చీరాల నియోజకవర్గంలో ఐటీ హబ్, ఫిషరింగ్ హార్బర్, పలు పరిశ్రమల వంటి ఏర్పాటుకు పెట్టుబడు దారులను తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో దళితులు, ముస్లిం మైనారిటీ, వెనకబడిన వర్గాల వారందరికీ స్కిల్‌డెవలప్మెంట్ స్కీం ద్వారా, బ్యాంకు రుణాలను సబ్సిడీతో అందించి వారిని అభివృద్ధి చేస్తామన్నారు. ఈపిరిపాలెంలో ఆటోనగర్‌ను అభివృద్ధి చేస్తామని, అదేవిధంగా కృష్ణా కెనాల్, ఇరిగేషన్ వాటర్ ను రైతుల పొలాలకు చివరి ఎకరా వరకు నీరు అందిస్తామన్నారు. డ్రైనేజీ పారుదలను మెరుగుపరిచి తోటవారిపాలెం స్కీంను అభివృద్ధి చేస్తామన్నారు. దళితులకు సంబంధించిన 27 స్కీములను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే వాటితో పాటు మరికొన్ని స్కీములను ఏర్పాటు చేస్తామన్నారు. కుందేరులో కాలువను అక్రమంగా పూర్తి చేసి అక్రమ నిర్మాణాలను వైసీపీ చేపట్టిందని టీడీపీ ప్రభుత్వం రాగానే దానిని కూల్చివేసి ప్రజా ఆస్తులను కాపాడి కుందేరును అభివృద్ధి చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో చీరాల నుండి వాడరేవుకు నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేసే అవకాశం ఉందని, వేటపాలెం రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫారం చివర ఉన్న ఫ్లై ఓవర్‌ను ప్రయాణికుల అవసరాల కోసం స్టేషన్ మధ్యలో ఏర్పాటు చేస్తామని అన్నారు. బాపట్ల, చీరాల, కారంచేడుకు ప్రధాన జంక్షన్ గా ఉన్న కారంచేడు గేటు వద్ద నూతనంగా ఆర్ఓబి ను నిర్మాణంకు, చీరాల ఫైర్ స్టేషన్ వద్ద ఆర్ఓబికు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి సమస్య తమ దృష్టిలో ఉందని రాబోయే ఎన్నికల్లో నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం.కొండయ్యకు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న తనకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించినట్లయితే సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు నాతాని ఉమామహేశ్వరరావు, కూటమి నాయకులు, పలువురు పాల్గొన్నారు.

## గోకవరంలో టీడీపీ, జనసేన, బిజెపి విస్తృత సమావేశం : జ్యోతుల నెహ్రూ

### - ఈనెల 15 నుండి చైతన్య రథంపై జ్యోతుల నెహ్రూ ఎన్నికల ప్రచారం



జగ్గంపేట (చైతన్యరథం): గోకవరం మండలం కృష్ణుని పాలెంలో గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నందు టీడీపీ జనసేన బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ.. ఈనెల 15వ తారీకు నుండి గోకవరం మండలంలో చైతన్య రథంపై గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని 11 రోజులపాటు జరిగే ఈ ప్రచారంలో టీడీపీ జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని నెహ్రూ పిలుపు నిచ్చారు. రానున్న 30 రోజులు ఎంతో కీలకమని మూడు పార్టీల సమన్వయం తో సమిష్టిగా పనిచేసి తనను గెలిపించాలని నెహ్రూ కోరారు. ఈనెల పదో తారీఖున మండలంలో బీసీ సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. తను ఎన్నికలలో పోటీ చేయడానికి ప్రధాన కారణం ఈ నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించి చరిత్రలో నిలిచిపోయే పనులు చేపడతానని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇదే సభా ప్రాంగణంలో అధికార వైసీపీని వీడి జ్యోతుల నెహ్రూ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

గోకవరం గ్రామం నుండి పసుమర్తి రామకృష్ణ (బుజ్జి), బత్తుల సూరజ్, బత్తుల రాయుడు కృష్ణుని పాలెం లోని 18 దళిత కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. మిరప రాజు,రాపాక సత్యం,రాపాక వెంకటరెడ్డి,మిరప చిన్ని,ఎద్దు ఎర్రయ్య, మిరప లక్ష్మణ్,ఎద్దు రాజు, మిరప చినరాజు అచ్చుతాపురం గ్రామనుండి గ్రామం నుంచి బొత్స సత్యనారాయణ తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు.

## టీడీపీ కార్యాలయానికి నిప్పంటించిన దుండగులను శిక్షించాలి

### - పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు డిమాండ్



వినుకొండ (చైతన్యరథం): క్రోసూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఆదివారం అర్ధరాత్రి నిప్పు అంటించిన దుండగులను శిక్షించాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. కూటమి నేతలు సభలు సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఇటీవల భూషయ్య కాంప్లెక్స్ వద్ద టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ తాటాకుల పందిరి ఏర్పాటు చేయగా గుర్తు తెలియని దుండగులు పందిరికి నిప్పంటించి దగ్ధం చేయడం దుర్మార్గమని ఖండించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రజా గళం సభ విజయవంతం కావడంతో ఓర్వలేక కొందరు దండగలు మరుసటి రోజే టిడిపి కార్యాలయం పై నిప్పంటించారని, ముమ్మాటికీ వైసీపీ నాయకుల పనేనని ఆయన ఆరోపించారు. తాటాకుల పందిరి దగ్ధమవుతుంటే సమీపంలో ఉన్న అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించిన అలస్యంగా రావడం గమనిస్తే అగ్నిమాపక యంత్రాన్ని వైసీపీ నేతలే అడ్డుకున్నారని ఆరోపించారు. కేవలం ఓటమి భయంతోనే టీడీపీ పార్టీ కార్యాలయం దండగలు తగలబెట్టారని, టిడిపి శ్రేణులు కూడా అలాగే తెగబడితే పరిస్థితి మరోలా ఉంటుందని, ఓటమి భయంతో వైసిపి నేతలు ఇటువంటి తప్పుడు మార్గాలు ఎంచు కుంటు న్నారని అన్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో వైసీపీ నేతలు ఇటువంటి విధ్వంసాలు, అశాంతిని నెలకొల్పడానికి కుట్రలు చేస్తుందన్నారు. క్రోసూరు టిడిపి కార్యాలయానికి నిప్పంటించిన దుండగులను వెంటనే గుర్తించి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎన్నికల వేళ ఎంతమందిని జైల్లో పెడతారు?

## - తమిళనాడు ప్రభుత్వంపై 'సుప్రీం' ఆగ్రహం

**ఢిల్లీ:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శలు చేశాడన్న ఆరోపణలతో అరెస్టైన ఓ యూట్యూబర్‌కు సుప్రీంకోర్టు బెయిల్‌ను పునరుద్ధరించింది. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేసే ప్రతి ఒక్కరినీ జైలుకు పంపడం సరికాదని వ్యాఖ్యానించింది. సీఎం స్టాలిన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో తమిళనాడుకు చెందిన యూట్యూబర్ దురై మురుగన్‌ను 2021 అక్టోబరులో పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడికి బెయిల్ మంజూరైంది. అయితే, న్యాయస్థానం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేశాడన్న కారణంతో 2022లో మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ అతడి బెయిల్‌ను రద్దు చేసింది. దీంతో మురుగన్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా... మధ్యంతర బెయిల్ లభించింది. అప్పటినుంచి అతడు బయటే ఉన్నాడు. ఈ క్రమంలోనే రెగ్యులర్ బెయిల్ రద్దును సవాల్ చేస్తూ యూట్యూబర్ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం తాజాగా విచారణ జరిపింది. ఈసందర్భంగా తమిళనాడు ప్రభుత్వంపై ఘాటు



వ్యాఖ్యలు చేసింది. "యూట్యూబ్‌లో విమర్శలు చేసిన ప్రతిఒక్కరినీ అరెస్టు చేసుకుంటూపోతే.. ఎన్నికల ముందు ఎంతమందిని జైల్లో పెడతారు? ' అని ప్రశ్నించింది. కోర్టు ఇచ్చిన స్వేచ్ఛను అతడు దుర్వినియోగం చేసినట్లు ఎలాంటి సాక్ష్యాలు లేవని తెలిపింది. అందువల్ల అతడి రెగ్యులర్ బెయిల్‌ను పునరుద్ధరిస్తూ తీర్పు వెలువరించింది.

# మోదీ పాలనంతా నియంతృత్వమే

## – విరుచుకుపడ్డ శరద్‌పవార్

**ముంబయి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఎన్‌సీపీ (ఎస్‌పీ) అధ్యక్షుడు శరద్ పవార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో సీనియర్ల అడుగుజాడల్లో నడిచానని గతంలో చెప్పిన మోదీ... ఇప్పుడు భిన్నమైన వైఖరిని అవలంబిస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. బారామతి లోక్‌సభ నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన పవార్ భిన్న భావజాలాలు కలిగిన వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు వ్యక్తిగత దాడులకు దిగుతున్నారంటూ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. 'నేను కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ సీఎంగా నరేంద్ర మోదీ ఉన్నారు. అప్పుడు ఆ రాష్ట్రానికి ఎంతో సాయం చేశా. ఆయన ఏ పార్టీకి చెందినవారనే విషయాన్ని చూడలేదు. అక్కడి రైతులు సంతోషంగా ఉండాలనే భావించా. అందుకే ఆయనకు సాయం చేశా. ఒకరోజు బారామతికి రావాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అలా వచ్చిన మోదీ ఓ సభలో ప్రసంగిస్తూ... 'పవార్ సాహెబ్ నా చేయి పట్టుకొని.. నేను ఇప్పటివరకు చేసిన అభివృద్ధిని కొనసాగించాలని బోధించారు' అని చెప్పారు. కానీ, ఇప్పుడు మాత్రం ఆయన భిన్నమైన వైఖరిని అవలంబిస్తున్నారు" అని 2016 నాటి విషయాలను గుర్తుచేస్తూ ప్రధాని మోదీపై శరద్ పవార్ విమర్శలు గుప్పించారు.

జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్



కేజ్రీవాల్ కేసులను ప్రస్తావించిన పవార్... ఎవరైనా వ్యక్తిగతంగా విమర్శలు చేసినా లేదా భిన్నంగా మాట్లాడినా... ఇక వారు జైలుకే. ఇది ప్రజాస్వామ్యమా? కాదు, నియంతృత్వం. అధికారం ఒక్కరి చేతుల్లోకి వెళ్తే భ్రష్టు పట్టిపోతుంది, ఎక్కువమంది చేతిలో ఉంటేనే అది దారి తప్పదు' అని అన్నారు. ఎన్‌సీపీని చీల్చి భాజపాతో చేతులు కలిపిన అజిత్ పవార్‌పై మాట్లాడిన ఆయన... అది తీవ్రమైన నిర్ణయమని, అందుకు ఎవరు ప్రేరేపించారని ప్రశ్నించారు. బారామతి ఎంపీ అభ్యర్థిగా ఉన్న సుప్రియా సూలే గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని, పార్లమెంటులో ఆమె వినిపించే గళమే చాలన్నారు. ఇదిలాఉంటే, మహారాష్ట్రలో 48 లోక్‌సభ స్థానాలకు గాను ఏప్రిల్ 19 నుంచి మే 20 వరకు ఐదు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి.

# బళ్లారిలో భారీగా అక్రమ నగదు, బంగారం స్వాధీనం

**బళ్లారి:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కర్ణాటకలో భారీగా అక్రమ నగదు, బంగారం బయటపడటం తీవ్ర కలకలం రేపింది. బళ్లారి లో ఓ వ్యాపారి ఇంట్లో పోలీసులు సోదాలు జరపగా... రూ.1.8 కోట్ల నగదు, బంగారు, వెండి ఆభరణాలను గుర్తించారు. బళ్లారిలో హవాలా కార్యకలాపాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం రావడంతో బ్రూస్‌పేట్ పోలీసులు రంగంలోకి దిగారు. స్థానిక ఆభరణాల వ్యాపారి నరేశ్ సోనీ ఇంట్లో ఆకస్మిక సోదాలు చేపట్టారు. లెక్కల్లోకి రాని భారీ నగదు, ఆభరణాలను గుర్తించారు. రూ.5.8 కోట్ల కరెన్సీ, 108 కిలోల వెండి ఆభరణాలు, 68 వెండి కడ్డీలు, 8 కిలోల బంగారు నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హవాలా మార్గంలో వీటిని తీసుకొచ్చి ఉంటారన్న అనుమానంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వ్యాపారి నరేశ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ వివరాలను ఆదాయపు పన్ను విభాగానికి అందజేస్తామని, అనంతరం ఐటీ అధికారులు దీనిపై తదుపరి దర్యాప్తు చేపడతారని తెలిపారు. పోలింగ్ దగ్గరపడుతున్న వేళ ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.



కర్ణాటకలోని మొత్తం 28 లోక్‌సభ స్థానాలకు రెండు దశల్లో ఏప్రిల్ 26, మే 4వ తేదీన పోలింగ్ జరగనుంది.

# ప్రధాని మోదీపై ఈసీకి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు

**న్యూఢిల్లీ:** ప్రధాని మోదీపై ఎన్నికల సంఘం వద్ద కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో.. ముస్లిం లీగ్ తరహాలో ఉన్నట్లు ఇటీవల ప్రధాని మోదీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 6వ తేదీన అజ్మీర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ కామెంట్ చేశారు. ఆ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టింది. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఓ అబద్ధాల పుట్ట అని, భారత్‌ను ముక్కలుగా చేసేందుకు కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. ప్రధాని మోదీ వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. బీజేపీ భావజాలవాదులు గతంలో బ్రిటీష్, ముస్లిం లీగ్‌కు సపోర్టు ఇచ్చారని, స్వాతంత్ర్య ఉద్యమం వేళ భారతీయులకు వ్యతిరేకంగా వాళ్లు ప్రవర్తించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. మోదీ-షాకు చెందిన రాజకీయ పూర్వీకులు బ్రిటీషర్లు, ముస్లిం లీగ్‌కు మద్దతు ఇచ్చినట్లు ఆరోపించారు. ఇప్పుడు కూడా



కాంగ్రెస్ న్యాయ పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం లీగ్ వ్యవహార శైలిని బీజేపీ ప్రవర్తిస్తున్నట్లు ఖర్గే తెలిపారు.

# ఎప్పుడూ బీఫ్ తినలేదు




## - కాంగ్రెస్ ఆరోపణలకు కంగనా కౌంటర్

**ఢిల్లీ:** తన ఆహార అలవాట్ల గురించి వస్తోన్న విమర్శలపై బాలీవుడ్ నటి, మండి నియోజకవర్గ భాజపా అభ్యర్థి కంగనా రనౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలు సిగ్గుచేటని అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఫ్ తిన్నానని కంగన గతంలో వెల్లడించారంటూ కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివార్ ఇటీవల విమర్శలు చేశారు. దీనిపై తాజాగా నటి స్పందించారు. "నేను బీఫ్, రెడ్ మీట్ ఏదీ తినను. నాకు సంబంధించి పూర్తిగా నిరాధారమైన వదంతులు వ్యాప్తి చేయడం సిగ్గుచేటు. కొన్ని దశాబ్దాలుగా నేను యోగా, ఆయుర్వేద జీవన శైలిని ప్రచారం చేస్తున్నాను. నా పరువుకు భంగం కలిగించేందుకు చేసే ఇలాంటి కుట్రలు పనిచేయవు. నా ప్రజలకు నా గురించి తెలుసు. ఇలాంటివి వారిని తప్పుదోవ పట్టించవు" అని ఇన్‌స్టాలో పోస్టు పెట్టారు. గత నెల కంగన భాజపాలో చేరారు. మండి నుంచి పార్టీ ఆమె పేరును ప్రకటించింది. అప్పటి నుంచి ఆమె ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. భారత తొలి ప్రధాని బోస్ అని పేర్కొనడం వివాదాస్పదమైంది. దానిపై ఆమె వివరణ ఇస్తూ... తనకు హితబోధ చేయొద్దని కౌంటర్ ఇచ్చారు.

# ఏ పార్టీలో చేరడం లేదు : సంజయ్‌దత్



**ముంబై:** బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ రాజకీయ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరడం లేదన్నారు. ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయడం లేదన్నారు. అన్ని రూమర్స్‌కు చెక్ పెట్టాలని భావిస్తున్నట్లు సంజయ్ దత్ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. ఒకవేళ తాను ఎన్నికల్లోకి రావాలని అనుకుంటే, తాను ఆ విషయాన్ని ప్రకటించనున్నట్లు చెప్పారు. తన గురించి మీడియాలో ప్రచారం అవుతున్న వార్తలను నమ్మవద్దు అని దత్ తెలిపారు. 64 ఏళ్ల సంజయ్ దత్.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలోని కర్నాల్ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తారని ఇటీవల ఊహాగానాలు వినిపించాయి. సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌పై సంజయ్‌ను దించాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు వార్తలు వ్యాపించాయి.

# కాంగ్రెస్ పాలనలో ఉగ్రవాదులకు బిర్యానీ పెట్టి పోషించారు


## - యోగి ఆదిత్యనాథ్

**జైపూర్:** ఉగ్ర అనుమానితుల పట్ల కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి అనుసరించిందని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ పాలనలో పేదలు ఆకలితో అలమటించారని.. ఉగ్రవాదులకు మాత్రం బిర్యానీ పెట్టి



పోషించారని దుయ్యబట్టారు. నరేంద్రమోదీ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా 80 కోట్ల మంది పౌరులకు ఉచిత రేషన్ అందిస్తోందని గుర్తుచేశారు. రాజస్థాన్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. "కాంగ్రెస్ పాలనలో ఎలాంటి విధానాలు లేవు. కీలక నిర్ణయాలు లేవు. భాజపా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు కొదవలేదు. ఈ దేశానికి హస్తం పార్టీ అతి పెద్ద సమస్య, మోదీ నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా భారత దేశ తిష్ట పెరిగింది.

తీవ్రవాదం, ఉగ్రవాదం ముగిసిపోయాయి. జమ్మూకశ్మీర్‌పై కాంగ్రెస్ రుద్దిన ఆర్టికల్ 370ని శాశ్వతంగా రద్దు చేశాం" అని వెల్లడించారు. అలాగే అయోధ్య రామమందిర నిర్మాణం గురించి ప్రస్తావించారు. కనా సమయంలో కాంగ్రెస్‌తో సహా పలు పార్టీలు కనిపించకుండా పోతే... మోదీ మాత్రం తన గురించి ట్టించుకోకుండా అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు.


CID
సీఐడీ ఐజీ
రఘురామిరెడ్డి గారు,
ఈ ప్రొసీజర్ ఎందుకు
ఫాలో కాలేదు?
01 అధికారిక పత్రాలని నాశనం చెయ్యాలంటే ఒక ప్రొసీజర్ ఉంటుంది
02 ధ్వంసం చెయ్యాల్సిన పత్రాల వివరాలతో పంచనామా చేయాలి
03 పై అధికారుల నుండి అనుమతులు ప్రొసీడింగ్స్ రూపంలో పొందాలి
04 తరువాత, ఇతర అధికారుల సమక్షంలోనే అవి ధ్వంసం చేయాలి
#JaganDestroyingFakeDocuments